# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**రాత్రి వేళల్లో తనిఖీలు చేపట్టాలి: కలెక్టర్ హరిత**

**మన ఇసుక వాహనం అమలుపై సమీక్ష**






జాతీయ తెలుగు దినపత్రిక

ప్రజాజ్యోతి

ప్రతి అక్షరం ప్రజల కోసం

ఆదిలాబాద్

మంచిర్యాల-కుమరం భీం-నిర్మల్

గురువారం 7 మే 2026 పేజీలు : 8


# సింగరేణిలో సమ్మె సైరన్ మోగనుందా ...?

- చర్యలు జరపాలి లేకంటే సమ్మెకు సిద్ధమని కార్మిక సంఘాల హెచ్చరిక
- రేపటి (7,8 తేదీలు ) తో ముగియనున్న సంఘాలు పెట్టిన తేదీల గడువు
- ప్రభుత్వం- సింగరేణి యాజమాన్యం తీరుపై కార్మిక సంఘాల అసంతృప్తి



సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్సీసీఎల్)లో మరోసారి సమ్మె సైరన్ మోగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కార్మిక సంఘాలన్ని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. రహస్యంగా సమావేశాన్ని కూడా నిర్వహించాయి . సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోకపోతే సమ్మెకు వెళ్లడం తప్పదని యూనియన్ నాయకులు హెచ్చరి స్తున్నారు. ఇందులో సింగరేణిలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పాటు, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టియుసి , ఇక మిగతా కార్మిక సంఘాలు కూడా సమ్మె వైపే మొగ్గు చూపు తున్నాయి.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది







**సమయపాలన పాటించి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేషంట్ లకు మెరుగైన సేవలు అందించాలి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత:**

# అకాల వర్షం ప్రభావం... రోడ్లపై చెట్లు కూలి అవరోధం



రామగుండం పోలీస్ కమిష నరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో అకాల గాలి, వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలిగించిన ఘటనలు చోటుచేసుకు న్నాయి. వెంటనే స్పందించిన పోలీసులు మంగళవారం రాత్రివేళ అప్రమత్తంగా చర్యలు చేపట్టి చెట్లను తొలగించి వాహన దారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు.

## సింగరేణిలో బీసీల కోసం ఏడు ఏరియాలకు లైజన్ ఆఫీసర్ల నియామకం

**ఉత్తర్వులు జారీ చేసిన సింగరేణి యాజమాన్యం**

**మంచిర్యాల, 6,మే (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీ ఎల్) బీసీ ఉద్యోగుల సంక్షేమం కోసం కీలక నిర్ణయం తీసుకుంది. సంస్థ పరిధిలోని ఏడు ఏరియాలకు ఏరియా లైజన్ ఆఫీసర్లను నియమిస్తూ బుధవారం సర్క్యులర్ ను విడుదల చేసింది.సిఆర్‌పి/పిఈఆర్/ఆర్/2026/284 నంబర్‌తో మే 6 తేదీతో జారీ చేసిన ఈ ఉత్తర్వుల ప్రకారం కేజీఎం, ఆర్జీ-2, ఆర్జీ-3, బీపీఏ, ఎస్టీపీపీ, ఎంఎన్‌జీ, బీహెచ్‌పీ ఏరియాలకు ఒక్కొక్క అధికారిని నియమించారు.వారి వివరాల ప్రకారం..బి రామకృష్ణ (ఎస్‌ఓఎం) -- కిష్టారం ఓసీపీ (కేజీఎం), వెన్నం ఫణి కుమార్ (డిప్యూటీ ఎస్ఈ, ఈఅండ్ఎం) -- వీకేపీ (ఆర్జీ-2), కన్న కిషన్ కుమార్ (ఎస్ఈ, ఎస్ఎంఎంసీ) జీడీకే ఓసీ-2 (ఆర్జీ-3), మామిడి రవి కుమార్ (ఎఫ్ఎం) -- జీఎం ఆఫీస్ (బీపీఏ), పి వీర బ్రహ్మం (డీజీఎం) -- ఎస్టీపీపీ, బసవోజు శ్రీనివాసాచారి (డీజీఎం) -- జీఎం ఆఫీస్ (ఎంఎన్‌జీ), సిలివేరి మురళీ మోహన్ (అడిషనల్ మేనేజర్, ఎస్అండ్‌పీసీ) బీహెచ్‌పీ లు నియామకం అయ్యారు.ప్రభుత్వ ఉత్తర్వులు జి.ఓ. ఎంఎస్ నెం.54 (26-10-2004), జి.ఓ.ఎంఎస్ నెం.789 (31-12-1976) ప్రకారం బీసీ రిజర్వేషన్లు, ఇతర రాయితీలను సక్రమంగా అమలు చేయడం, బీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించడం లైజన్ ఆఫీసర్ల ప్రధాన బాధ్యతలుగా తెలిపారు. తమ సాధారణ విధులతో పాటు ఈ అదనపు బాధ్యతలను నిర్వహించాలని జనరల్ మేనేజర్ (పర్సనల్) ఉత్తర్వుల్లో స్పష్టం చేశారు. సంబంధిత ఏరియాల్లో పనిచేస్తున్న బీసీ ఉద్యోగులకు సర్వీస్ అంశాల్లో రాయితీలు, ప్రమోషన్లలో రిజర్వేషన్ల అమలు పర్యవేక్షణను బలోపేతం చేయాలనే ఉద్దేశంతో ఈ నియామకాలు చేపట్టినట్లు వివరించారు.

## ఆసిఫాబాద్ డీఎస్పీగా బి. అశోక్ బాధ్యతలు

**మర్యాదపూర్వకంగా కలిసిన గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్**



**ఆసిఫాబాద్, మే 6 ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్‌కు నూతనంగా నియమితులైన డీఎస్పీ బి. అశోక్ ని గ్రంథాలయ చైర్మన్ అనిల్ కుమార్ మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మార్కెట్ కమిటీ చైర్మన్ ఇరకుల్ల మంగ కూడా పాల్గొన్నారు.సమావేశంలో ప్రాంత అభివృద్ధి, ప్రజల సమస్యలు, భద్రతా అంశాలపై స్నేహపూర్వకంగా చర్చ జరిగింది. ప్రజలకు మెరుగైన సేవలు అందించేందుకు పరస్పర సహకారంతో ముందుకు సాగాలని ఆకాంక్ష వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ రాపర్తి కార్తీక్, వార్డు సభ్యుడు గులాం జావిద్, జిల్లా అధ్యక్షుడు ఎండి ఆసిఫ్ అలీ, టౌన్ ప్రెసిడెంట్ రఫిక్, కాంగ్రె స్ నాయకులు అబ్దుల్లా, తాజ్, జాలింషా, సాయి బండి సాయి శేఖర్, నియోజకవర్గ అధ్యక్షుడు జమీర్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన డీఎస్పీ కి అభినందనలు తెలియజేస్తూ, ప్రజలకు సమర్థవంతమైన సేవలు అందించాలని కోరారు

## మార్కెట్ యార్డుల అభివృద్ధికి కృషి

**ఈ-నామ్‌తో రైతులకు మేలు: శ్యామ్ నాయక్**

**ఆసిఫాబాద్‌లో రైతు వారోత్సవ సదస్సు**



**ఆసిఫాబాద్, మే 6:** ప్రజా జ్యోతి రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని, పంటకు గిట్టుబాటు ధర కల్పించేందుకు మార్కెట్ యార్డులను అభివృద్ధి చేస్తున్నామని ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ అన్నారు. బుధవారం ఆసిఫాబాద్ మార్కెట్ యార్డులో 'ప్రజా పాలన - ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యాచరణ'లో భాగంగా జరిగిన రైతు వారోత్సవాల సదస్సుకు ఆయన ముఖ్య అతిథిగా హాజర య్యారు. చైర్మన్ ఇరుకుల మంగ అధ్యక్షత వహించారు. దళారు ల మోసాల నుంచి రైతులను కాపాడేందుకు ఈ-నామ్ విధానం అమలు చేస్తున్నామని, రైతులు సాంకేతికత వినియో గించుకో వాలని శ్యామ్ నాయక్ సూచించారు. యార్డులో మౌలిక వసతులకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. యార్డుకు వచ్చే రైతులకు తాగునీరు, నీడ సౌకర్యం కల్పిస్తున్నామని చైర్మన్ మంగ తెలిపారు. జిల్లా మార్కెట్ అధికారి అశ్వక్ హుస్సేన్, వైస్ చైర్మన్ గాజుల రవీందర్, డైరెక్టర్లు పాల్గొన్నారు.

## అకాల వర్షం, ఈదురుగాలులతో నాలుగో డివిజన్‌లో నష్టం



**మంచిర్యాల, 6,మే ( ప్రజా జ్యోతి ):**మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 4వ డివిజన్‌లో మంగళవారం రాత్రి కురిసిన అకాల వర్షం, ఈదురుగాలులు బీభత్సాన్ని సృష్టించాయి. భారీ గాలులకు సింగరేణి ఏ సెక్టర్‌లో మూడు విద్యుత్ స్తంభాలు పూర్తిగా విరిగిపడగా, పలు చెట్లు రోడ్లపై కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలిగించాయి. లక్ష్మీ నగర్ ప్రాంతంలో ఆర్కే--6కు చెందిన మచ్చ మల్లమ్మ నివాసం పై చెట్టు కూలిపోవడంతో ఇల్లు దెబ్బతిన్నది. అదేవిధంగా సుధానగర్‌లో ఆటో డ్రైవర్ సాదిక్ పాషా ఇంటిపై చెట్టు పడటంతో ఇంటి పైకప్పు రేకులు పూర్తిగా ధ్వంసమయ్యాయి.ఈ ఘటనలపై స్థానికులు వెంటనే స్పందించి, పరిస్థితిని మున్సిపల్ కార్పొరేషన్ మేయర్‌కు, ఎమ్మార్వోకు సమాచారం అందించారు. నష్టాన్ని అంచనా వేసి బాధితులకు తక్షణ సహాయం అందించాలని ప్రజలతో పాటు నాలుగో డివిజన్ కార్పొరేటర్ శ్రీనివాస్ కోరారు.

## యూరియా వాడకాన్ని తగ్గించు భూసారాన్ని పెంచు'

**చింతగూడలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమం**



**జన్నారం,మే6(ప్రజాజ్యోతి)**మండలంలోని చింతగూడ గ్రామంలో 'రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు' కార్యక్రమం బుధవారం నిర్వహించారు.ప్రొఫెసర్ జయశంకర్ వ్యవసాయ విశ్వవిద్యాల య శాస్త్రవేత్తలు, వ్యవసాయ శాఖ అధికారులు గ్రామంలో పర్యటించి రాబోవు వానాకాలం సాగుకు రైతులను సన్నద్ధం చేశారు.'యూరియా వాడకాన్ని తగ్గించు - భూసారాన్ని పెంచు' అనే నినాదంతో రైతులకు అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్త వి.లక్ష్మి నారాయణమ్మ రైతులకు పలు కీలక అంశాలపై సమగ్రంగా వివరించారు.ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు భూసార పరీక్షలు, నేల ఆరోగ్యం, సాయిల్ హెల్త్ కార్డు ఆవశ్యకత,భూసార పరీక్ష ఆధారిత ఎరువుల వినియోగం, పచ్చిరొట్ట ఎరువుల ప్రాముఖ్యత,చౌడు నేలల యాజమాన్యం వాతావరణ ఆధారిత పంట సాగు, అనుకూలమైన వంగడాల ఎంపిక,పంట మార్పిడి ప్రాధాన్యత, ఎరువుల వాణిజ్యం, ముఖ్యంగా నత్రజని ఎరువుల వాడకం తగ్గించాలని,అధిక యూరియా వాడకం వల్ల భూసారం దెబ్బతింటుందని, పచ్చిరొట్ట ఎరువులు, సేంద్రియ ఎరువులు వాడి భూసారం పెంచుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మండల ఇంచార్జ్ వ్యవసాయ అధికారి అంజిత్ కుమార్,వ్యవసాయ విస్తరణ అధికారి లవణ్ కృష్ణ, సర్పంచ్ సుమలత,ప్యాక్స్ చైర్మన్ నాసాని రాజన్న, మరియు ఆదర్శ రైతులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**జన్నారం,మే6(ప్రజాజ్యోతి)** మండలంలోని కిష్టాపూర్,ధర్మారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం రోజున ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ఏపీవో రవీందర్ తో కలిసి పరిశీలించారు.కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఫారెస్ట్ ఏరియాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నూతన పర్కోలేషన్ ట్యాంక్ (గు) పనులను,నీటి సంరక్షణ చెరువు పనులను పరిశీలించారు.భూగర్భ జలాలు పెంపొందించే లక్ష్యంతో అటవీ ప్రాంతంలో ఈ నూతన పీటీ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి ఉపశమనం కల్పించేందుకు పని ప్రదేశంలో నీడ కోసం షామియానా ఏర్పాటు చేయాలన్నా రు.పనుల నాణ్యత, కూలీల హాజరు, కస్టర్ల నిర్వహణను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, కూలీలకు మంచినీరు, ప్రథమ చికిత్స కిట్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు. నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ పీటీ నిర్మాణం పూర్తైతే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగి రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

## అకాల వర్షాల నష్టం... రైతులకు అండగా ప్రభుత్వం

**త్వరలో సర్వే, పరిహారం అందిస్తాం మంత్రి గడ్డం వివేక్ వెంకటస్వామి**



**మంచిర్యాల, 6, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల జిల్లా చెన్నూరు నియోజకవర్గంలో కురిసిన అకాల వర్షాల కారణంగా పంటలు నష్టపోయిన రైతులకు కార్మిక మైనింగ్ శాఖ మంత్రి వివేక్ వెంకట స్వామి భరోసా కల్పించారు. పంట నష్టంతో ఆందోళనలో ఉన్న రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని బుధవారం తెలిపారు. వర్షాలతో నష్టపోయిన ప్రతి రైతుకు ప్రభుత్వం తరఫున అండగా ఉంటామని హామీ ఇచ్చారు. ఇప్పటికే వ్యవసాయ శాఖ మంత్రితో పంట నష్టం అంశంపై చర్చించినట్లు తెలిపారు. అధికారులను అప్రమత్తం చేసి, ప్రభావిత గ్రామాల్లో పరిస్థితులను సమీక్షిస్తున్నట్లు వివరించారు. త్వరలోనే పంట నష్టంపై సమగ్ర సర్వే నిర్వహించి, నిజంగా నష్టపోయిన రైతులను గుర్తించి వారికి తగిన పరిహారం అందజేస్తామని స్పష్టం చేశారు. ఎలాంటి మధ్యవర్తిత్వం లేకుండా పారదర్శకంగా సహాయం అందిస్తామని తెలిపారు. రైతులు ఎవరూ ఆందోళన చెందవద్దని, ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటుందని మంత్రి వివేక్ వెంకట స్వామి సూచించారు. అవసరమైతే అదనపు సహాయక చర్యలు కూడా చేపడతామని తెలిపారు.

## గాంధారి మైసమ్మ ఆలయంలో ధ్వజ స్థంభం ప్రతిష్టాపన





**రామకృష్ణాపూర్, మే 6(ప్రజా జ్యోతి):** బొక్కలగుట్ట గాంధారి మైసమ్మ దేవస్థానంలో నూతన ధ్వజస్తంభ ప్రతిష్టాపన మహోత్సవం సోమవారం అత్యంత వైభవంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ ఛైర్‌పర్సన్ గోడిసెల సంధ్యా రాణి డాక్టర్ రాజా రమేష్ మాట్లాడుతూ, ఈ దేవస్థానం ప్రాంత ప్రజలకు ఆధ్యాత్మిక కేంద్రంగా విరాజిల్లుతోందన్నారు. భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయాన్ని మరింత అభివృద్ధి చేస్తామని హామీ ఇచ్చారు. భవిష్యత్తులో దేవస్థాన పరిసరాల్లో మౌలిక వసతులు కల్పించి భక్తులకు అన్ని సౌకర్యాలు అందుబాటులోకి తెస్తామని తెలిపారు. ప్రజల సహకారంతో క్యాతన్‌పల్లిని అభివృద్ధి పథంలో నడిపిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఛైర్‌పర్సన్ మిట్టపెల్లి సరిత శ్రీనివాస్, కౌన్సిలర్లు వెణంక శ్రీను, బీమా మల్లేష్, శేషి, కృపానందం బీఆర్‌ఎస్ సీనియర్ నాయకులు ఆర్నే సతీష్, రంగ రాజు, బండారి రవీంద్ర, యూత్ నాయకులు మణి, శివ తదితరులు పాల్గొన్నారు.

# అకాల వర్షం ప్రభావం... రోడ్లపై చెట్లు కూలి అవరోధం

**పోలీసుల అప్రమత్త చర్యలు**

**రాత్రివేళ ఘటన స్థలాల్లో పరిశీలన చేసిన సీపీ అంబర్ కిషోర్ ఝా**



**మంచిర్యాల, 6, మే (ప్రజా జ్యోతి):** రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని పెద్దపల్లి, మంచిర్యాల జోన్‌లలో అకాల గాలి, వర్షాల కారణంగా పలు ప్రాంతాల్లో చెట్లు రోడ్లపై కూలిపోయి రాకపోకలకు అంతరాయం కలిగించిన ఘటనలు చోటుచేసుకున్నాయి. వెంటనే స్పందించిన పోలీసులు మంగళవారం రాత్రివేళ అప్రమత్తంగా చర్యలు చేపట్టి చెట్లను తొలగించి వాహన దారులు, ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశారు. ఈ నేపథ్యంలో పోలీస్ కమీషనర్ అంబర్ కిషోర్ ఝా, మంచిర్యాల డీసీపీ ఎం. భాస్కర్, ఏసీపీ ఆర్. ప్రకాష్ కలిసి క్షేత్ర స్థాయిలో మంచిర్యాల, హాజీపూర్, లక్షెట్టి పేట, దండేపల్లి మార్గాల్లో పడిపోయిన చెట్లను పరిశీలించారు. స్థానిక పోలీస్ సిబ్బంది, గ్రామస్తుల సహకారంతో వెంటనే చెట్లను తొలగించే చర్యలు చేపట్టారు. అనంతరం దండేపల్లి పోలీస్ స్టేషన్‌ను సందర్శించిన సీపీ, సిబ్బందితో సమావేశమై అత్యవసర పరిస్థితుల్లో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఏవైనా ఘటనలు చోటుచేసుకున్న వెంటనే పై అధికారులకు సమాచారం అందించాలని ఆదేశించారు. ఇక కోత్తూరు గ్రామ బస్టాప్ వద్ద గోడ కూలి ఇద్దరు మృతి చెందిన ఘటనతో పాటు గంపలపల్లి శివారు ప్రాంతంలోని సామిల్‌లో గోడ కూలి మరో ఇద్దరు మరణించిన ఘటనల స్థలాలను కూడా సీపీ పరిశీలించారు. సంఘటనల కారణాలను తెలుసుకుని భవిష్యత్తులో ఇటువంటి ప్రమాదాలు పునరావృతం కాకుండా తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు సూచించారు. ప్రజల భద్రతే తమ లక్ష్యమని, వాతావరణ మార్పుల సమయంలో ప్రజలు అప్రమ త్తంగా ఉండాలని పోలీస్ శాఖ విజ్ఞప్తి చేసింది.

# మంచిర్యాల టూ టౌన్‌కు ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు



**ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి ధన్యవాదాలు**

**రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



**మంచిర్యాల, 6, మే (ప్రజా జ్యోతి):** మంచిర్యాల టూ టౌన్ ప్రాంతానికి రైల్వే ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేసినందుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీకి బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు రఘునాథ్ వెరబెల్లి బుధవారం ధన్యవాదాలు తెలిపారు. మంచిర్యాల టూ టౌన్ ప్రాంతానికి ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేయాలని బీజేపీ ఆధ్వర్యంలో పలు మార్లు కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ కుమార్, ఎంఎల్సీ అంజి రెడ్డి మరియు సౌత్ సెంట్రల్ రైల్వే జనరల్ మేనేజర్‌కు వినతి పత్రాలు సమర్పించారు. ఈ వినతులకు స్పందించిన సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు సుమారు 4 కోట్ల రూపాయల వ్యయంతో గత ఏడాది అక్టోబర్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు చేశారు. ఈ నేపథ్యంలో సౌత్ సెంట్రల్ రైల్వే అధికారులు మంచిర్యాల మున్సిపల్ కమిషనర్‌కు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ కోసం లేఖ రాశారు. వెంటనే క్లియరెన్స్ ఇచ్చి ఫుట్ ఓవర్ బ్రిడ్జి నిర్మాణ పనులను ప్రారంభించేందుకు నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు చేయాలని రఘునాథ్ వెరబెల్లి, బీజేపీ ఫ్లోర్ లీడర్ గాజుల ముఖేష్ గౌడ్ లు కోరారు. ఈ సందర్భంగా బిజెపి మంచిర్యాల కార్యాలయంలో జరిగిన సమావేశంలో రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ, మంచిర్యాల టూ టౌన్ ప్రాంతంలో అండర్ బ్రిడ్జి ప్రారంభించిన తర్వాత రైల్వే గేట్ మూసివేయడంతో నడిచి వెళ్లే ప్రజలు, విద్యార్థులు, దినసరి కూలీలు ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. ఈ సమస్యను దృష్టిలో ఉంచుకుని పలు మార్లు కేంద్ర మంత్రులు మరియు రైల్వే అధికారుల దృష్టికి తీసుకెళ్ల డంతో ఫుట్ ఓవర్ బ్రిడ్జి మంజూరు జరిగిందన్నారు. అక్టోబర్‌లో కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మంచిర్యాల పర్యటన సందర్భంగా ఈ బ్రిడ్జి మంజూరు జరిగినట్లు తెలిపారు. మున్సిపల్ కమిషనర్ త్వరగా నో ఆబ్జెక్షన్ సర్టిఫికెట్ మంజూరు చేస్తే నిర్మాణ పనులు వేగంగా ప్రారంభమవుతాయని, ఈ బ్రిడ్జి నిర్మాణంతో వేలాది మందికి ప్రయోజనం కలుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో గాజుల ముఖేష్ గౌడ్, కార్పొరేటర్లు బోట్ల అనిత, కస్తూరి నాగరాజు, పురుషోత్తం జాజు, రాకేష్ రెన్వ, అమిరిశెట్టి రాజ్ కుమార్, వంగపల్లి వెంకటేశ్వర్ రావు, దేగ బాపు, బెల్లంకొండ మురళి, సత్రం రమేష్, ప్రేమ్ సింగ్, రౌతు వెంకటేష్, తరుణ్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

## వేసవి ఎండల నేపథ్యంలో చలివేంద్రాలు ప్రారంభం




**రామకృష్ణాపూర్, మే 6(ప్రజా జ్యోతి):**వేసవి ఎండల తీవ్రత దృష్ట్యా ప్రజల దాహార్తిని తీర్చేందుకు క్యాతన్‌పల్లి మున్సిపాలిటీ పరిధిలో పలు చోట్ల చలివేంద్రాలను ఏర్పాటు చేశారు. మంగళవారం రాజీవ్ చౌక్, సూపర్ బజార్, ఏ–జోన్ రామాలయం, రైల్వే స్టేషన్, అమ్మ గార్డెన్ ఏరియాలలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ గొడిసెల సంధ్యారాణి, సంబంధిత కౌన్సిలర్ల చేతుల మీదుగా చలివేంద్రాలను ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, వైస్ ఛైర్‌పర్సన్ మిట్టపెల్లి సరిత, కౌన్సిలర్లు, ఇన్‌చార్జ్ మేనేజర్ కే. సతీష్, ఎం.ఏ.ఇ. ఆశ్రిత్, వార్డు అధికారులు పాల్గొన్నారు. రామకృష్ణాపూర్ ప్రజలు ఈ చలివేంద్రాలలోని త్రాగునీటిని వినియోగించుకోవాలని కమిషనర్ కోరారు. వేసవిలో ప్రజలకు మంచినీటి ఇబ్బంది తలెత్తకుండా మున్సిపాలిటీ అన్ని చర్యలు తీసుకుంటోందని అధికారులు తెలిపారు.

## బిసి లైజన్ ఆఫీసర్‌గా వీరబ్రహ్మం నియామకం



**జైపూర్ మే 6 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలోని సింగరేణి థర్మల్ విద్యుత్ పవర్ ప్లాంట్ లో బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం ఏరియా లైజన్ ఆఫీసర్‌గా పి. వీరబ్రహ్మం నియమితులయ్యారు. ఈ మేరకు కార్పొరేట్ కార్యాలయం కొత్తగూడెం నుంచి జీఎం పర్సనల్ (ఈఈ. ఆర్.సి) ఉత్తర్వులు జారీ చేశారు.వీరబ్రహ్మం నియామకంపై ఎస్టిపిపి ఈడీ సిహెచ్. చిరంజీవి హర్షం వ్యక్తం చేస్తూ అభినందనలు తెలిపారు. అలాగే జీఎం ఎం. నరసింహారావు, జీఎం (పీసీఎస్) (ఓ అండ్ ఎం)ఎం. మదన్‌మోహన్ కూడా శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా కమిటీ సభ్యులు, ఉద్యోగులు వీరబ్రహ్మంను అభినందించారు. తనను ఈ బాధ్యతకు ఎంపిక చేసిన సంఘం ప్రతినిధులు, కమిటీ సభ్యులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు. బిసి ఉద్యోగుల సంక్షేమం, అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.బిసి. ఓబిసి అసోసియేషన్ సెంట్రల్ ప్రెసిడెంట్ ఎ. నాగేశ్వర్‌రావు,జనరల్ సెక్రటరీ ఎన్.రమేష్ ఫోన్ ద్వారా శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గిరిజన ఉద్యోగుల సంక్షేమ సంఘం సెంట్రల్ ప్రెసిడెంట్ డి. పంతుల,ఎస్సి లైజన్ అధికారి జనగామ శ్రీనివాస్, ఎస్టి లైజన్ అధికారి దేవేందర్ సింగ్ బిసి వెల్ఫేర్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు కెవి శ్రీనివాస్ తదితరులు,డిజీఎం (పర్సనల్)కిరణ్ బాబు పలువురు అధికారులు పాల్గొన్నారు.

# సింగరేణిలో సమ్మె సైరన్ మోగనుందా ...?

### చర్చలు జరపాలి లేకంటే సమ్మెకు సిద్ధమని కార్మిక సంఘాల హెచ్చరిక
### రేపటి (7,8 తేదీలు ) తో ముగియనున్న సంఘాలు పెట్టిన తేదీల గడువు
### ప్రభుత్వం- సింగరేణి యాజమాన్యం తీరుపై కార్మిక సంఘాల అసంతృప్తి

**మంచిర్యాల,6, మే (ప్రజా జ్యోతి):**సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ (ఎస్‌సీసీఎల్)లో మరోసారి సమ్మె సైరన్ మోగే పరిస్థితులు స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఎందుకంటే పెండింగ్‌లో ఉన్న కార్మిక సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్యం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందని కార్మిక సంఘాలన్ని తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నాయి. రహస్యంగా సమావేశాన్ని కూడా నిర్వహించాయి . సమస్యల పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోకపోతే సమ్మెకు వెళ్లడం తప్పదని యూనియన్ నాయకులు హెచ్చరి స్తున్నారు. ఇందులో సింగరేణిలో ఉన్న గుర్తింపు కార్మిక సంఘం ఏఐటీయూసీ తో పాటు, ప్రాతినిధ్య కార్మిక సంఘం ఐఎన్టియుసి , ఇక మిగతా కార్మిక సంఘాలు కూడా సమ్మె వైపే మొగ్గు చూపు తున్నాయి. సింగరేణి జాతీయ కార్మిక సంఘాలైన ఐఎన్‌టీ యూసీ, ఏఐటీయూసీ, సీఐటీయూ, హెచ్‌ఎంఎస్ తదితర సంఘాల నాయకులతో పాటు, తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ అనుబంధంగా పనిచేస్తున్న తెలంగాణ బొగ్గుగని కార్మిక సంఘం (టీబీజీకేఎస్) నాయకులు కూడా ఇటీవల ఒక ముఖ్య కార్మిక సంఘం కార్యాలయంలో సమావేశమై ప్రస్తుత పరిస్థితిని రెండు రోజుల క్రితం సమీక్షించారని విశ్వసనీయ సమాచారం . కార్మికుల సమస్యలపై ప్రభుత్వం, యాజమాన్యం స్పందించ కపోవడంపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలుగుదేశం అనుబంధ కార్మిక సంఘం టిఎన్టియుసి కూడా కార్మిక బాటకు సింగరేణి వ్యాప్తంగా చేయడానికి సిద్ధమయింది. కీలక సమస్యలపైనే పరిష్కారం కాక యూనియన్లు ఆగ్రహంతో ఆశహనాన్ని వ్యక్తం చేస్తున్నాయి . ఎక్కువగా బర్నింగ్ అవుతున్న సమస్య మెడికల్ బోర్డు నియామకాలు. అనగా కారుణ్య నియామకాల కోసం పెట్టే మెడికల్ అండ్ ఫిట్ బోర్డ్ పెట్టి వారి వారసులకు ఇవ్వాలని కోరుతున్నారు. అలాగే మెడికల్ బోర్డు ద్వారా ఉద్యోగి అన్ఫిట్ ఐ వారి వారసులుగా ఎంపికైన 340 మందికి శిక్షణ పూర్తయినా గనుల్లో నియామక ( అపాయింట్మెంట్ ఆర్డర్) ఉత్తర్వులు ఇవ్వకపోవడం కూడా తీవ్ర విమర్శలకు దారి తీసింది. త్వరగా వారికి నియామక పత్రాలు ఇవ్వాలని చెప్పి కోరుతున్నారు. ఆరు నెలలుగా మెడికల్ బోర్డు సమావేశం నిర్వహించక పోవడాన్ని యూనియన్లు ప్రశ్నించాయి. ప్రమాదాల్లో మరణించిన కార్మికుల కుటుంబాలకు ఇవ్వాల్సిన వారసత్వ ఉద్యోగాలు ఆలస్యమవుతుండడం మరో ప్రధాన సమస్యగా మారింది. బాధిత కుటుంబాలకు న్యాయం చేయాలని సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. మూడు సార్లు ప్రభుత్వాన్ని సంప్రదించినప్పటికీ ఇండస్ట్రియల్ రిలేషన్స్‌లో భాగంగా అధికారిక చర్చలు నిర్వహించకపోవడం వల్లే సమ్మె బాటలో వెల్లనున్నాట్లు కార్మిక సంఘాలు చెబుతున్నాయి . ముఖ్య విభాగానికి చెందిన సింగరేణి డైరెక్టర్ (పర్సనల్) గత 45 రోజులుగా ఇతర అధికారిక విధుల్లో ఉండటంతో కార్మిక సమస్యలు పెరిగినట్లు యూనియన్ నాయకులు తెలిపారు. అందుకే చివరి ప్రయత్నం గా జూనియర్ నాయకులు అందరూ ఒకే గొడుగు కిందకు వచ్చి అల్టిమేటం జారీ చేశారు. ఈ నెల 7, 8 తేదీల్లోగా ప్రభుత్వం లేదా యాజమాన్యం చర్చలకు ముందుకు రాకపోతే రెండో వారంలో సమ్మె నోటీసు ఇవ్వాలని యూనియన్లు నిర్ణయించాయి. అవసరమైతే పూర్తి స్థాయి సమ్మెకు వెళ్లేందుకు కార్మికులు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చాయి.

**సింగరేణిలో జీరో సమ్మె' నుంచి మళ్లీ పోరాట దిశగా.....**

ప్రస్తుతం సింగరేణి లో గత పదుల ఏళ్లుగా సమ్మెల సంస్కృతికి తెరపడింది .సింగరేణిలో గత చరిత్ర చూస్తే ఒకప్పుడు సమ్మెలు



సాధారణ ఘటనలే. ఒకరోజు నుంచి నెల రోజుల వరకు సమ్మెలు జరిగిన చరిత్ర సింగరేణికి ఉన్నది. అలా కొనసాగిన సమ్మెల వల్ల బొగ్గు ఉత్పత్తి గణనీయంగా దెబ్బతినేది. అంతేకాదు బొగ్గు ఉత్పత్తి నష్టం కారణంగా ఖాయిలాపడ్డ పరిశ్రమల, ( బిఐఎఫ్ఆర్ ) జాబితాలోకి కూడా వెళ్ళింది. అయితే తరువాత సింగరేణి సంస్థలో తీసుకువచ్చిన సంస్కరణల కారణంగా సింగరేణిలో “జీరో సమ్మె” ( నో స్ట్రైక్ –ఓన్లీ వర్క్ ) పరిస్థితి ఏర్పడి, సమ్మెల సంస్కృతి గణనీయంగా చెప్పడమే కాకుండా బొగ్గు ఉత్పత్తి–ఉత్పాదకత ఏడాదికి ఏడాది గణనీయంగా పెరిగి కోట్లాది రూపాయల లాభాలను ఆర్జిస్తూ వస్తోంది. ఇందులో కార్మికులకు లాభాల వాటాను కూడా సింగరేణి యాజమాన్యం ప్రభుత్వం అనుమతితో చెల్లిస్తోంది. అయితే కేవలం జాతీయ స్థాయి పిలుపులకే పరిమితమైన ఒకరోజు లేదా పాక్షిక సమ్మెలు మాత్రమే కనిపించాయి. “పూర్తి స్థాయి సమ్మె” అనే పదం సింగరేణిలో దాదాపు వినిపించని స్థితికి చేరింది. అయితే ప్రస్తుతం పరిస్థితులు మారుతున్న సంకేతాలు కనిపిస్తున్నాయి. మళ్లీ పాత “ సమ్మె” రోజులు వస్తాయా అని అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. దాంతో ఉద్యోగుల్లో ఆందోళన వ్యక్తం అవుతోంది. అన్ని జాతీయ కార్మిక సంఘాలు ఒకే వేదికపైకి రావడం, రాష్ట్ర స్థాయి సంఘం అయిన టీబీజీకేఎస్ కూడా అదే దిశగా కదలడం ఈ పరిణామానికి మరింత ప్రాధాన్యతను తెచ్చింది. కార్మిక సమస్యలతో పాటు విద్యుత్ బకాయిలు, సంస్థ భవిష్యత్తుకు సంబంధించిన అంశాలు కూడా చర్చలోకి రావడం పరిస్థితిని మరింత తీవ్రతరం చేస్తోంది. సింగరేణిలో సుమారు 39 వేల మంది ఉద్యోగుల్లో అధిక శాతం యువ కార్మికులే ఉన్నారు. వారికి సమ్మెల చరిత్రపై ఎంతో కొంత అవగాహన ఉన్నప్పటికీ, సమ్మె ప్రభావం, పోరాట ప్రాధాన్యతపై అనుభవం పరిమితంగానే ఉందని విశ్లేషకులు అభిప్రాయప డుతున్నారు. అనుభవజ్ఞులైన పాతతరం ఉద్యోగులు పదవీ విరమణ పొందడం కూడా ఈ పరిస్థితికి కారణంగా భావిస్తు న్నారు.

**అసలు సమ్మె జరుగుతుందా ..? ఎన్ని రోజులు జరుగుతుంది....?**

సమస్యల పరిష్కారానికి చర్చలు జరపాలని కార్మిక సంఘాల హెచ్చరిక రేపటి తో ముగియనున్నది . ఈ నెల 7, 8 తేదీల్లోగా స్పందన లేకుంటే సమ్మె నోటీసు ఇవ్వాలని నిర్ణయంతో ఆ గడువు నేటి తో ఆఖరు కావడం తో సింగరేణిలో తప్పనిసరి పరిస్థితుల్లో సమ్మె జరిగితే దాని ప్రభావం ఎలా ఉంటుందనేది ఇప్పుడు ఆసక్తికర చర్చగా మారింది. ‘యూనియన్ల ఐక్యత” ఒక వైపు, యువ కార్మికుల స్పందన మరోవైపు---ఈ రెండు అంశాలపై సమ్మె భవిష్యత్తు ఆధారపడి ఉందని పరిశీలకులు భావిస్తున్నారు. సింగరేణిలో ఏమవుతుందో అని ఉత్కంఠ కొనసాగుతున్నది. మరి ప్రభుత్వము సింగరేణి యాజమాన్యం యుద్ధ ప్రాతిపదికన ఎలా స్పందిస్తాయో వేచి చూడాలి.

# కోమటిపల్లి గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి

మంచిర్యాల, 6, మే (ప్రజా జ్యోతి): మహబూబాబాద్ జిల్లా ఇనుగుర్తి మండలంలోని కోమటిపల్లి గ్రామానికి తక్షణమే బస్సు సౌకర్యం కల్పించాలని డెమొక్రటిక్ సీనియర్ సిటీజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి ఆళవందార్ వేణు మాధవ్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోమటిపల్లి గ్రామం వ్యవసాయాధారిత గ్రామంగా ఉన్నప్పటికీ, రవాణా సౌకర్యం లేకపోవడం వల్ల గ్రామ ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. గ్రామం నుంచి కేసముద్రం రైల్వే స్టేషన్, వ్యవసాయ మార్కెట్ సుమారు 10 కిలోమీటర్ల దూరంలో ఉండగా, మహబూబాబాద్ జిల్లా కేంద్రం దాదాపు 20 కిలోమీటర్ల దూరంలో ఉందన్నారు. అయినప్పటికీ సరైన బస్సు సౌకర్యం లేక ప్రజలు నడక లేదా ఆటోలు వంటి ప్రైవేట్ వాహనాలపై ఆధారపడాల్సి వస్తోందన్నారు. గ్రామంలో వైద్య సదుపాయాలు లేకపోవడం పరిస్థితిని మరింత క్లిష్టతరం చేస్తోందని, చిన్న అనారోగ్య సమస్యలకైనా సమీప పట్టణాలకు వెళ్లాల్సి వస్తోందన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రవాణా లేకపోవడం వల్ల ప్రాణాపాయ పరిస్థితులు తలెత్తుతున్నాయని, ముఖ్యంగా గర్భిణీలు, వృద్ధులు, చిన్నపిల్లలు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోమటిపల్లి గ్రామం చుట్టూ గిరిజన లంబాడీ తాండాలు ఉన్నాయని, అక్కడి ప్రజలు విద్య, వైద్యం, ఉపాధి అవకాశాల కోసం తీవ్ర కష్టాలు పడుతున్నారని తెలిపారు. బస్సు సౌకర్యం కల్పిస్తే వారు కూడా ప్రధాన ప్రవాహంలోకి వచ్చే అవకాశం ఉంటుందన్నారు. విద్యార్థులు సమీప పట్టణాల్లోని పాఠశాలలు, కళాశాలలకు వెళ్లేందుకు రవాణా లేక ఇబ్బందులు పడుతున్నారని, కొందరు విద్యార్థులు చదువును మధ్యలోనే మానేయాల్సిన పరిస్థితి ఏర్పడుతోందన్నారు. అలాగే రైతులు తమ పంటలను మార్కెట్‌కు తరలించడంలో ఇబ్బందులు ఎదుర్కొంటూ తగిన ధరలు పొందలేక పోతున్నారని వివరించారు. అందువల్ల కోమటిపల్లి గ్రామానికి వెంటనే బస్సు సౌకర్యం కల్పించి గ్రామ ప్రజల సమస్యలను పరిష్కరించా లని, ప్రభుత్వం మరియు సంబంధిత అధికారులు తక్షణ చర్యలు తీసుకోవాలని ఆళవందార్ వేణు మాధవ్ కోరారు.




## మద్దతు ధరతో ధాన్యం సేకరణ

**తడిసిన ధాన్యం వెంటనే ఆరబెట్టాలి**

**– జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**జైపూర్ మే 6 ప్రజా జ్యోతి** వరి ధాన్యం ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల ద్వారా క్రమబద్ధంగా కొనసాగుతున్నాయని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ తెలిపారు. జైపూర్ మండలంలోని టేకుమట్ల, ఇందారం, శెట్‌పల్లి,నర్సింగాపూర్ గ్రామాల్లోని కేంద్రాలను బుధవారం ఆయన తనిఖీ చేశారు.రైతులకు మద్దతు ధర అందిస్తూ నేరుగా ధాన్యం కొనుగోలు చేస్తున్నామని పేర్కొన్నారు. అకాల వర్షాల ప్రభావంతో తడిసిన ధాన్యాన్ని వెంటనే ఆరబెట్టి మిల్లులకు తరలించాలని సూచించారు. నాణ్యమైన ధాన్యం తీసుకురావడం రైతుల బాధ్యతగా పేర్కొన్నారు.కేంద్రాల్లో అవసరమైన సదుపాయాలు కల్పించాలని అధికారులను ఆదేశించారు.త్రాగునీరు నీడ తూకం యంత్రాలు, ప్యాడీ క్లీనర్లు అందుబాటులో ఉంచాలని చెప్పారు.రైతుల వివరాలను సిస్టంలో నమోదు చేసి ఆధార్‌తో ధృవీకరించాలని సూచించారు.కొనుగోలు చేసిన ధాన్యానికి చెల్లింపులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అవుతాయని తెలిపారు.ఈ కార్యక్రమంలో పలు అధికారులు పాల్గొన్నారు.

## అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి ఘన విజయం

**భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి**

**జాంబియాలో ప్రతిభ చాటిన సింగరేణి బృందం**

**సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అభినందనలు**

**సోషల్ మీడియాలో ప్రశంసల వెల్లువ**

**రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ స్థాయిలో సత్తా**




**మంచిర్యాల, 6,మే (ప్రజా జ్యోతి):**జాంబియా దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించింది. ప్రపంచంలోని పలు దేశాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో భారత్ తరపున కోల్ ఇండియాతో పాటు సింగరేణి కూడా పాల్గొని విశేష ప్రతిభ చాటింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ వేదికపై సింగరేణి ఈ విజయాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది.ఏప్రిల్ 30 నుండి మే 5 వరకు జరిగిన ఈ పోటీల్లో ఫైర్ ఫైటింగ్ (20 మార్కులు), రెస్క్యూ (20 మార్కులు), సాంకేతిక సహాయం (10 మార్కులు) విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో సింగరేణి జట్టు అన్ని జట్లను మించి నిలిచింది.పోటీ వివరాల కారం,ముపులిరా పట్టణంలోని మోపాని సెంట్రల్ ట్రైనింగ్ సెంటర్‌లో 90 నిమిషాల టెక్నీషియన్ టెస్ట్‌లో సింగరేణి సభ్యుడు సాయి కృష్ణ కేవలం 52 నిమిషాల్లో పనిని పూర్తి చేసి ప్రతిభ చూపించాడు. కార్బన్ డయాక్సైడ్ అబ్జార్బ్ క్యానిస్టర్ లోపాలను సరిచేసి వేగంగా పూర్తి చేశాడు.అదేవిధంగా 700 మీటర్ల లోతులో నిర్వహించిన భూగర్భ రెస్క్యూ పోటీలో ప్రమాదానికి గురైన ఇద్దరిని వెతికి రక్షించే కార్యక్రమాన్ని రెండు గంటల లో పూర్తి చేయాల్సి ఉండగా, సింగరేణి జట్టు కేవలం 52 నిమిషాల్లో పూర్తి చేసింది. ఎల్ బెండ్ అమరిక, విద్యుత్ నిలిపివేత, మైన్ ప్లాన్ ఆధారంగా బాధితుల ఆచూకీ కనుగొనడం, స్పృహ లేని వ్యక్తికి శ్వాస అందించడం, గాయపడిన వ్యక్తిని ఉపరితలానికి తరలించడం వంటి చర్యలను సమర్థంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించిన వారికి సీఎండీ అభినందనలు తెలిపారు.ఈ విజయంపై సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి రెస్క్యూ బృందాన్ని అభినందించారు. అలాగే కోల్ ఇండియాకు చెందిన డబ్ల్యూసీఎల్ జట్టుకు కూడా శుభాకాంక్షలు తెలిపారు. చైనా, కొలంబియా, జాంబియా, కెనడా, ఆస్ట్రేలియా, పోలాండ్ తదితర దేశాల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి. ప్రత్యేక శిక్షణ -- బలమైన జట్టు రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సారథ్యంలో జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జట్టులో జి. ప్రమోద్ కుమార్, బి. నితిన్ కుమార్, ఎన్. భానుప్రసాద్, ఏ. శ్యాం కుమార్, ఆర్. శ్రీకాంత్, సి. హెచ్. సాయి కృష్ణ పాల్గొన్నారు. ట్రాన్స్‌లేటర్‌గా జి. రాజేందర్ రెడ్డి వ్యవహరించారు.ఇదే సమయంలో ఫస్ట్ ఎయిడ్ విభాగానికి న్యాయనిర్ణేతగా సింగరేణికి చెందిన డాక్టర్ రాజేశ్వర్‌ను అంతర్జాతీయ నిర్వాహకులు ఆహ్వానించడం గర్వకారణంగా నిలిచింది.సింగరేణి జట్టు ఈ ఘన విజయంపై ఉద్యోగులు, అధికారులు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి

## అనధికార లే అవుట్ల క్రమబద్ధీకరణ రుసుములపై 25 శాతం రాయితీ

**మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య**



**మంచిర్యాల, 6, మే (ప్రజా జ్యోతి):** అనధికార/అనుమతి లేనిలే అవుట్ల నియమావళి క్రింద ప్రభుత్వ ఉత్తర్వులు 131 ప్రకారం రుసుములు, చార్జీల చెల్లింపులపై 25 శాతం రాయితీ కల్పించడం జరిగిందని మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) పి. చంద్రయ్య ఒక ప్రకటనలో తెలిపారు. జూలై 31 వరకు ఈ అవకాశం కల్పించడం జరిగిందని తెలిపారు.మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, జిల్లాలోని ఇతర మున్సిపాలిటీ లు, గ్రామపంచాయతీల పరిధిలో ఎల్ఆర్ఎస్ దరఖాస్తు దారులు నిర్ణీత గడువులోగా తమ రుసుములు చెల్లించి 25 శాతం రాయితీ అవకాశాన్ని వినియోగించుకోవాలని సూచించారు. గడువు అనంతరం ఎటువంటి రాయితీ వర్తించదని స్పష్టం చేశారు. జిల్లాలోని మంచిర్యాల మున్సిపల్ కార్పొరేషన్, బెల్లంపల్లి, క్యాతనపల్లి, చెన్నూర్, లక్షెట్టిపేట మున్సిపాలిటీల పరిధిలో 45,863 దరఖాస్తు లు రాగా, 5,097 దరఖాస్తులు ఆమోదించగా, 1,723 దరఖాస్తులుతిరస్కరించబడ్డాయి. ప్రస్తుతం 39,043 దరఖాస్తులు పెండింగ్‌లో ఉన్నట్లు తెలిపారు. గ్రామపంచాయతీలలో 10,742 దరఖాస్తులు రాగా, 7,674 మందికి రుసుము చెల్లింపుల కోసం నోటీసులు జారీ చేయగా, 2,402 మంది రుసుములు చెల్లించారు. వీరిలో 1,058 మందికి ప్రొసీడింగ్స్ జారీ చేసినట్లు వివరించారు. దరఖాస్తు దారులు సంబంధిత మున్సిపల్ కార్పొరేషన్/మున్సిపల్ కార్యాలయం/గ్రామపంచాయతీ కార్యాల యాలలో సంప్రదించి ప్రభుత్వం కల్పించిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు.

## కూలర్ ఆన్ చేస్తుండగా బాలుడికి షాక్ ఆసుపత్రిలో పరామర్శించిన వైస్ చైర్మన్ అహ్మద్

బనార్ గొందిలో ఘటన



**ఆసిఫాబాద్, మే 6: ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ మండలం బనార్ గొంది గ్రామంలో కూలర్ ఆన్ చేస్తుండగా విద్యుత్ షాక్ తగిలి ఆత్రం మారు కుమారుడు ఆత్రం అజయ్ గాయపడ్డాడు. కుటుంబ సభ్యులు వెంటనే అతడిని జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి కి తరలించారు. సమాచారం అందుకున్న మున్సిపల్ వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్ ఆసుపత్రికి చేరుకుని బాధిత బాలుడిని పరామర్శిం చారు. వైద్యులతో మాట్లాడి మెరుగైన వైద్యం అందించాలని కోరారు. బాలుడి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. ప్రస్తుతం అజయ్ ఆరోగ్యం నిలకడగా ఉందని, ప్రమాదం లేదని వైద్యులు తెలిపారు.

## ఓటర్ నమోదు లో బిఎల్ఎ ల పాత్ర కీలకం నిర్మల్ డిసిసి అధ్యక్షులు ఎడమ బజ్జు పటేల్

ఇంచార్జిలు కాంగ్రెస్ కార్యకర్తని ఎన్నుకోవాలి

త్వరలో నామినేట్ పోస్టుల భర్తీ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ వెల్లడి



**ఖానాపూర్ మే 6 (ప్రజా జ్యోతి )** నిర్మల్ జిల్లా స్థాయి ముఖ్య కార్యకర్తల బిఎల్ఓల సమావేశం ఖానాపూర్ శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వెద్మ బొజ్జు పటేల్ సారాద్యంలో బుధవారం సాయంత్రం నిర్మల్ పెన్షనర్స్ భవన్ లో నిర్వహించిన బిఎల్ఎ ఇంచార్జీల ముఖ్య సమావేశంలో పాల్గొన్నరు సందర్భంగాఅధ్యక్షులు, ఖానాపూర్ ఎమ్మెల్యే వెద్మ బొజ్జు పటేల్ మాట్లాడుతూ రాష్ట్రంలో బిఎల్ఎ ల నియామకం కీలకం , రానున్న ఎన్నికల్లో వాల్ల పాత్ర చాలా ముఖ్యమైనది ,మన గ్రామాల్లో ఓట్లు గుర్తించడం వల్ల ,బిజెపి చేస్తున్న ఓట్ చోరీ నీ అరికట్టవచ్చు,బిఆర్ఎస్ , బిజెపి పార్టీల కంటే కాంగ్రెస్ ఓటు బ్యాంక్ ఎక్కువ మన కార్యకర్తలు ఆ విషయాన్ని గుర్తించి గ్రామ స్థాయిలో పార్టీ కోసం శ్రమించే యువ కార్యకర్తల్ని బి ఎల్ ఎ లుగా ప్రతిపాదించాలన్నారు కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకులు ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఓటు చోరీ పైన దేశ వ్యాప్తంగా అవగాహన కల్పిస్తున్నారని నిర్లక్ష్యంగా ఉంటె ఎన్నికల్లో ఫలితాలు అనుకూలంగా రావడం కష్టం అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి ఇంచార్జి మీనాక్షి నటరాజన్,పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో పార్టీ బలోపేతం చెందుతుంది.అతి త్వరలోనే పూర్తి స్థాయిలో పార్టీ పదవులు , నామినేటెడ్ పదవులు నియామకం జరుగుతుంది పార్టీ కోసం కష్టపడే వారికే పదవులు దక్కుతాయి అని ఎవరు నిరాశ పడద్దు అన్నారు.ఈ నెల 10 తారీకు వరకు బి ఎల్ ఎ ల నియామక ప్రక్రియ పూర్తి చేయాలని అన్నారు.నిర్మల్ మున్సిపా లిటీ నూతన కోఆప్షన్ సభ్యులు డిసిసి ని మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు కి, వెద్మ బొజ్జు పటేల్ శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నిర్మల్ జిల్లా ఇంచార్జి తెలంగాణ ఉర్దూ అకాడమీ చైర్మెన్ తాహెర్బిన్ నిర్మల్ నియోజకవర్గ ఇంచార్జి కూచాడి శ్రీహరి రావ్ కాంగ్రెస్ నాయకులు ముఖ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఆత్మీయ శ్రేయోభిలాషు లందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు

జెట్టి శంకర్రావు, సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు, ఐఎన్టీయూసీ శ్రమశక్తి అవార్డు గ్రహీత

**మంచిర్యాల, 6 మే (ప్రజా జ్యోతి):** తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టాత్మక శ్రమశక్తి అవార్డును కార్మిక దినోత్సవం సందర్భంగా మే 1న హైదరాబాద్‌లోని రవీంద్రభారతి ఆడిటోరియం లో స్వీకరించిన సందర్భంగా, నస్పూర్ కాలనీలోని ప్రెస్ క్లబ్‌లో, ఇతర విధంగా తనకు ఘనంగా నిర్వహించిన అభినందన సభలో పాల్గొని సత్కారం అందించిన ఆత్మీయ శ్రేయోభిలాషు లందరికీ ఐఎన్టీయూసీ సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షుడు జెట్టి శంకర్రావు బుధవారం హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా కేంద్ర నాయకులు, బ్రాంచ్ నాయకులు, పిట్ కమిటీ సభ్యులు, మైనింగ్ సోదరులు, ట్రేడ్స్‌మెన్, ఈపీ ఆపరేటర్లు, శ్రీరాంపూర్ ఏరియాలోని వివిధ గనుల విభాగాల కార్మికులు, ఉద్యోగులు, సూపర్వైజర్లు, ప్రజాప్రతినిధులు మరియు తనను ప్రోత్సహించిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ఈ అవార్డు సాధనలో సహకారం అందించిన ఐఎన్టీయూసీ సెక్రటరీ జనరల్, తెలంగాణ రాష్ట్ర మినిమం వేజెస్ అడ్వైజరీ బోర్డు చైర్మన్ డాక్టర్ బి. జనక్ ప్రసాద్‌ను రసూల్‌పల్లిలోని వారి నివాసంలో కలిసి శాలువాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.అలాగే తనకు



ఎల్లప్పుడూ అండగా నిలిచిన స్థానిక ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్ రావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.దసభలు, సమావేశాలలో ప్రింట్ మరియు ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా విశేష సహకారం అందించిన పత్రికా ప్రతినిధులందరికీ కూడా ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. భవిష్యత్తులో కూడా ఇదే విధమైన మద్దతు, ప్రోత్సాహం కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నట్లు జెట్టి శంకర్రావు తెలిపారు.

# అకాల వర్షంతో అన్నదాతల మృతి

**లక్షెట్టిపేట,మే06(ప్రజాజ్యోతి):** అకాల వర్షంతో అపార నష్టం వాటిల్లడంతో పాటు మండలంలో నలుగురు రైతులు మృతి చెందిన ఘటన తీవ్ర కలకలం రేపింది. ఈదురు గాలులు వీచిన ఘటనలో రేకుల షెడ్డు కూలి నలుగురి ప్రాణ నష్టంతో రైతులు, ప్రతిపక్ష పార్టీల నాయకులు ఆందోళన చేపట్టారు. కొనుగోలు కేంద్రాల వద్ద తాము పండించిన ధాన్యానికి కాపలగా ఉన్న రైతులు వర్షానికి ధాన్యం తడవకుండా ఉండేందుకు ప్రయత్నించే క్రమంలో ఈ ఘటన జరిగినట్టు తెలుస్తోంది. రేకుల షెడ్డు కింద కి ఆశ్రయం కోసం వెళ్ళిన రైతులపైన గోడ కూలడంతో మరణించారు. తీవ్రమైన గాలులు వేయడంతో రేకుల షెడ్డు కూలింది. ఈ ప్రమాదంలో రైతులు వెంకటేష్(24), లచ్చన్న(55) అభిరామ్(22), నాగరాజు (50) లకు గాయాలయి అక్కడికక్కడే మరణించారు. రైతులు తీవ్రంగా గాయపడ్డ సమాచారం అందుకున్న స్థానికులు వెంటనే ఆసుపత్రికి తరలించగా, అక్కడినుంచి మెరుగైన చికిత్స కోసం కరీం నగర్ కు తరలించారు. భారీ ఈదురుగాళ్లకు చెట్లు పడిపోయాయి. విద్యుత్ స్తంభాలు నెలకొరిగాయి. లక్షెట్టిపేట ప్రభుత్వ ఆసుపత్రిలో ఓ మృతుని కుమార్తె, కుమారుడు ప్లీజ్ డాడీ లే... ప్లీజ్ డాడీ లే అంటూ ఏడవడం పలువురిని కంటతడి పెట్టించింది.

**జాతీయ రహదారిపై ప్రతిపక్ష నాయకుల రాస్తారోకో.**



రైతుల మరణ వార్త తెలిసిన వెంటనే బీఆర్ఎస్ ప్రధాన కార్యదర్శి, మాజీ మంత్రివర్యులు జీవన్ రెడ్డి, మాజీ శాసనసభ్యులు దివాకర్ రావు, నడిపెల్లి విజిత్ రావుల ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున టిఆర్ఎస్ నాయకులు రాస్తారోకో నిర్వహించారు. సుమారు రెండువైపులా రెండు కిలోమీటర్ల మేర ఎక్కడి వాహనాలు అక్కడే నిలిచిపోయాయి. కాగా, కొత్తూరు రహదారిపై బిజెపి రాష్ట్ర ఉపాధ్యక్షులు వేరబెల్లి రఘునాథ్ ఆధ్వర్యంలో రైతులు రాస్తారోకో నిర్వహించారు. ఈ రాస్తారోకో సాయంత్రం వరకు కొనసాగడంతో మంచిర్యాల్ డిసిపి భాస్కర్ ఆధ్వర్యంలో పోలీసులు గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. మృతుల కుటుంబాలకు రూ.50 లక్షలు నష్టపరిహారం చెల్లించాలని ప్రతిపక్ష పార్టీలు డిమాండ్ చేశాయి.

## చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలి

వాహనాల పత్రాలు పరిశీలించండి: కలెక్టర్ హరిత

పెద్దబండ తనిఖీ కేంద్రాన్ని సందర్శించిన కలెక్టర్



**ఆసిఫాబాద్, మే 6 ప్రజా జ్యోతి** చెక్‌పోస్ట్‌ల వద్ద సిబ్బంది అప్రమత్తంగా ఉండి ప్రతి వాహనాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేయాలని కలెక్టర్ కె. హరిత అన్నారు. బుధవారం సిర్పూర్ (టి) మండలం పెద్దబండ చెక్‌పోస్ట్‌ను ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసి రిజిస్టర్లను పరిశీలించారు. యాసంగి వరి కొనుగోళ్లు జరుగుతున్నందున పక్క రాష్ట్రాల నుంచి అక్రమంగా ధాన్యం రవాణా అయ్యే అవకాశం ఉందని, వాహనాల పత్రాలు పరిశీలించాలని సిబ్బందికి సూచించారు. మత్తు పదార్థాలు, నిషేధిత పత్తి విత్తనాలు, గడ్డి మందుల అక్రమ రవాణాపై దృష్టి సారించాలన్నారు.రాబోయే ఖరీఫ్‌లో పత్తి సాగు విస్తృతంగా ఉండనున్నందున చెక్‌పోస్ట్‌ల వద్ద తనిఖీలు ముమ్మరం చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రవాణా శాఖ అధికారులు పాల్గొన్నారు.

# అనుమతి లేకుండా ఇసుక తరలిస్తే కఠిన చర్యలు

**రాత్రి వేళల్లో తనిఖీలు చేపట్టాలి: కలెక్టర్ హరిత**

**మన ఇసుక వాహనం అమలుపై సమీక్ష**

**ఆసిఫాబాద్, మే 6 ప్రజా జ్యోతి** జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుకను తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అధికారులను ఆదేశించారు. బుధవారం సమీకృత కలెక్టరేట్ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో 'మన ఇసుక వాహనం' అమలుపై సంబంధిత శాఖల అధికారులతో నిర్వహించిన జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశానికి అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ (అడ్మిన్) చిత్తరంజన్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి కలెక్టర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ఏప్రిల్ 1 నుంచి జిల్లాలో 'మన ఇసుక వాహనం' ఆన్‌లైన్ బుకింగ్ ద్వారా ఇసుక సరఫరా పకడ్బందీగా అమలవుతోందన్నారు. ఏప్రిల్ మాసంలో 6852 ట్రాక్టర్ల ఇసుక తరలింపు ద్వారా ప్రభుత్వానికి రూ. 18,50,978, మే 5వ తేదీ వరకు 883 ట్రాక్టర్ల ఇసుక బుకింగ్ ద్వారా రూ. 2,48,691 ఆదాయం వచ్చిందని తెలిపారు. జిల్లాలో 27 చోట్ల ఇసుక రీచ్‌లు ఉన్నాయని, అక్కడి నుంచి బుకింగ్ ద్వారా ఇసుక తీసుకోవచ్చన్నారు. అనుమతి లేకుండా ఇసుక తరలించే వారిపై నిఘా ఉంచి రాత్రి వేళల్లో తనిఖీలు చేపట్టాలని సూచించారు. డ్రోన్ల ద్వారా వాగుల్లో అక్రమంగా ఇసుక తరలించే వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్, రెవెన్యూ, గనుల శాఖ, భూగర్భ నీటి వనరుల శాఖ, మిషన్ భగీరథ, నీటి పారుదల, పంచాయతీరాజ్ శాఖల అధికారులు పాల్గొన్నారు.

**ఆంధ్రజ్యోతి వార్త**



అక్రమ ఇసుక రవాణాపై ఉక్కుపాదం మన ఇసుక వాహనంతోనే సరఫరా చేయాలి: కలెక్టర్ హరిత డ్రోన్లతో నిఘా పెట్టండి ఆంధ్రజ్యోతి–ఆసిఫాబాద్, మే 6: జిల్లాలో అనుమతులు లేకుండా ఇసుక తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కె. హరిత ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ ఎం. డేవిడ్, అదనపు ఎస్పీ చిత్తరంజన్, సబ్ కలెక్టర్ శ్రద్ధశుక్లాతో కలిసి జిల్లా స్థాయి ఇసుక కమిటీ సమావేశం నిర్వహించారు. ఏప్రిల్ 1 నుంచి 'మన ఇసుక వాహనం' ఆన్‌లైన్ బుకింగ్ విధానం పకడ్బందీగా అమలవుతోందని కలెక్టర్ తెలిపారు. ఏప్రిల్‌లో 6852 ట్రాక్టర్ల ఇసుక ద్వారా రూ. 18.50 లక్షలు, మే 5 వరకు 883 ట్రాక్టర్ల ద్వారా రూ. 2.48 లక్షల ఆదాయం ప్రభుత్వానికి వచ్చిందన్నారు. జిల్లాలో 27 ఇసుక రీచ్‌లు ఉన్నాయని, బుకింగ్ ద్వారానే ఇసుక తీసుకోవాలన్నారు. అక్రమ రవాణాను అరికట్టేందుకు రాత్రి తనిఖీలు, డ్రోన్ నిఘా చేపట్టాలని పోలీస్, రెవెన్యూ, గనుల శాఖ అధికారులకు సూచించారు. సమావేశంలో పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# వరి ధాన్యం కొనుగోలు వేగవంతం రైతులకు త్వరిత నగదు చెల్లింపులు

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఆదేశాలు**

**మంచిర్యాల, 6,మే (ప్రజా జ్యోతి):** జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేసి రైతులకు నగదు చెల్లింపులు త్వరగా పూర్తి చేయాలని మంచిర్యా ల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులను ఆదేశించారు. నస్పూర్‌లోని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం లో కలెక్టర్ ఛాంబర్‌లో పౌరసరఫరాల శాఖ జిల్లా మేనేజర్ శ్రీకళ, సంబంధిత అధికారులు, రవాణా గుత్తేదారులతో సమీక్ష సమావేశంను బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ప్రభుత్వం చేపట్టిన వరి కొనుగోలు కార్యక్రమాన్ని మరింత వేగవం తం చేసి రైతులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సజావు గా నిర్వహించాలని సూచించారు. గోదాములను తక్షణమే ప్రారంభించి కొనుగోలు చేసిన ధాన్యాన్ని నిల్వ చేయాలని ఆదేశించారు. ప్రస్తుతం జిల్లాలో 10 రైస్ మిల్లులు పనిచేస్తుండగా, సుముఖ్ గోదాం సామర్థ్యం 20 వేల మెట్రిక్ టన్నులు, ఇతర గోదాముల సామర్థ్యం కలిపి 61 వేల మెట్రిక్ టన్నులుగా ఉన్నట్లు తెలిపారు. ఈ సామర్థ్యాన్ని పూర్తిగా వినియోగించాలని సూచించారు. రైస్ మిల్లర్లకు మిల్లింగ్ చార్జీలు ఇప్పటికే విడుదలైనందున ఆలస్యం చేయకుండా ధాన్యం తీసుకుని మిల్లింగ్ ప్రక్రియ వేగవంతం చేయాలని తెలిపారు. బ్యాంక్ గ్యారంటీలను పరిశీలించి అర్హత ఉన్న మిల్లులకు ధాన్యం కేటాయించాలని, మిల్లింగ్ సామర్థ్యాన్ని పెంచే చర్యలు తీసుకోవాలన్నారు. రవాణా వాహనాలను తగిన విధంగా కేటాయించి ధాన్యం రవాణా, అన్‌లోడింగ్ పనుల ను వేగవంతం చేయాలని సూచించారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు తీసుకువచ్చే ధాన్యం తప్పనిసరిగా శుభ్రపరచి నాణ్యత ప్రమాణాలను పాటించాలని తెలిపారు. జిల్లాలో ఈ సంవత్సరం సన్నాల సాగు 90 శాతానికి పైగా ఉన్నందున కొనుగోలు పరిమాణాన్ని పెంచే దిశగా



చర్యలు తీసుకోవాలని అన్నారు. హమాలి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని, గోనె సంచుల కొరత ఎక్కడా లేకుండా మిల్లర్లు పరస్పర అవగాహనతో వినియోగించు కోవాలని సూచించారు. కొనుగోలు కేంద్రాల నిర్వాహకులు తమ బాధ్యతలను సమర్థవంతంగా నిర్వర్తిస్తూ పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియను నిర్వహించాలని ఆదేశించారు. సంబంధిత విభాగాలు సమన్వయంతో పనిచేసి రైతులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చూడాలని తెలిపారు. అనంతరం జిల్లా సహకార శాఖ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి, కొనుగోలు ప్రక్రియను మరింత సమర్థవంతంగా చేపట్టాలని సూచించారు. రైతులు తీసుకువచ్చే ధాన్యాన్ని నాణ్యత ప్రమాణాల ప్రకారం కొనుగోలు చేయాలని, కేంద్రాల్లో శుభ్రపరిచే యంత్రాలను ఏర్పాటు చేసి రైతులకు సౌకర్యాలు కల్పించాలని తెలిపారు. ఈ ఏడాది జిల్లాలో వరి దిగుబడి సుమారు 1.50 లక్షల నుండి 2 లక్షల మెట్రిక్ టన్నుల వరకు ఉండే అవకాశం ఉందని అంచనా వేశారు. హమాలి చార్జీలకు సంబంధించి సమస్యలు రాకుండా చర్యలు తీసుకోవాలని, రవాణా ఒప్పందాలు పూర్తైన తర్వాతే చార్జీలు చెల్లించబడతాయని స్పష్టం చేశారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సజావుగా నిర్వహించి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సేవలు అందేలా అన్ని శాఖలు సమన్వయంతో పనిచేయా లని కలెక్టర్ సూచించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## మండల అధ్యక్షుడికి ఘన సన్మానం



**జైపూర్, మే 6 ప్రజా జ్యోతి** జైపూర్ మండలంలో కాంగ్రెస్ నాయకులు కలిసి నూతనంగా నియమితులైన మండల అధ్యక్షుడు చల్ల విశ్వవేందర్ రెడ్డిని శాలువాతో ఘనంగా సన్మానించారు. పుష్పగుచ్చాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, ఆయన నాయకత్వంలో మండలంలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అవుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. పార్టీ కార్యక్రమాలను గ్రామ స్థాయికి తీసుకెళ్లి ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వేముల రవి గౌడ్, శ్రీనివాస్ యాదవ్, ఆగిడి లింగన్న, అంబాల రవి, శ్రీనివాస్ గౌడ్ మున్నా, పున్నం వెంకటేష్ జైన్, ఉష్క మల్ల రవి, గంజి రాజన్న, ఇందారం ఉపసర్పంచ్ ఆగిడి లింగన్న తదితరులు పాల్గొన్నారు.

## రద్దీ ప్రదేశాల్లో పార్కింగ్ సమస్యలకు వినూత్న పరిష్కారం చేసి డిజైన్ చేసిన ప్రాజెక్టును ఆవిష్కరించిన అల్సా మమతకు అధికారికంగా పేటెంట్ ధ్రువపత్రం జారీ చేసిన సందర్భంగా

**విద్యార్థిని అభినందించి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపిన:**

**సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు:**



**మే 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియోజకవర్గంలోని కాగజ్ నగర్ పట్టణంలోని సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు నివాసంలో సిర్పూర్ (టి)మండలం భూపాలపట్నం గ్రామానికి చెందిన విద్యార్థి అల్సా మమత తయారు చేసిన రద్దీ ప్రాంతాల్లో పార్కింగ్ నిర్వహణ ప్రాజెక్టుకు అధికారిక పేటెంట్ ధ్రువపత్రం జారీ చేసిన సందర్భంగా విద్యార్థినిని ఘనంగా సన్మానించి సత్కరించిన అనంతరం అభినందించి శుభా కాంక్షలు తెలిపిన సిర్పూర్ (టి) శాసన సభ్యులు డా. పాల్వాయి హరీష్ బాబు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మారుమూల ప్రాంతమైన భూపాలపట్నం గ్రామం నుంచి అల్సా మమత విద్యార్థిని గ్రామీణ ప్రాంతం నుంచి జాతీయ స్థాయిలో గుర్తింపు పొందడం గొప్ప విశేషమన్నారు. విద్యార్థికి సహకరించిన ఉపాధ్యాయులు మొల్కూర్ కేశవ్, జిల్లా సైన్స్ అధికారి కటకం మధుకర్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ బూరం భాస్కర్, జాగరి రమేష్ పాల్గొన్నారు.

## ఆసిఫాబాద్ నూతన డీఎస్పీకి ఘన సన్మానం

**శాలువాతో సత్కరించిన మున్సిపల్ చైర్మన్, వైస్ చైర్మన్**



**ఆసిఫాబాద్, మే 6:(ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ నూతన డీఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన బి. అశోక్‌ను బుధవారం మున్సిపల్ చైర్మన్ ఆకాష్, వైస్ చైర్మన్ ఎండీ అహ్మద్, సింగిల్ విండో చైర్మన్ అలీ బీన్ అహ్మద్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా డీఎస్పీకి పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కౌన్సిలర్లతో కలిసి డీఎస్పీ అశోక్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు బాలకృష్ణ, సాలం బీన్ అహ్మద్, మాజీ సర్పంచ్ బలరాం నాయక్, బీఆర్ఎస్ నాయకులు సయ్యద్ నిసార్, సాయి శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు

## ఆదిలాబాద్ వ్యవసాయ మా ర్కెట్ యార్డులో ఘనంగా రైతు వారోత్సవాలు

**రైతులు మార్కెటింగ్‌పై అవగా హన పెంపొందించుకోవాలి**

**బోరంచు శ్రీకాంత్ రెడ్డి**





**ఆదిలాబాద్ బ్యూ రో, మే 6 (ప్రజా జ్యోతి)** తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన "ప్రజా పాలన--ప్రగతి ప్రణాళిక 99 రోజుల కార్యక్రమం" రైతు వారోత్సవాల సందర్భంగా ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డులో వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా అదనపు కలెక్టర్ రాజేశ్వర్ రెడ్డి, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మ న్ మల్లెపూల నరసయ్య, మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష, హాజరయ్యా రు. ఈ సందర్భంగా బోరంచు శ్రీకాంత్ రెడ్డి మాట్లాడుతూ రైతులు త మ పంటలకు గిట్టుబాటు ధరలు పొందాలంటే మార్కెటింగ్ విధానాలపై సమగ్ర అవగాహన అవసరమని తెలిపారు. ప్రభుత్వం అందిస్తున్న మార్కెట్ సదుపాయాలు, ధరల సమాచారం, నిల్వ సదుపాయాల ను సద్వినియోగం చేసుకోవాల ని సూచించారు. జిల్లా అద నపు కలెక్టర్ మాట్లాడుతూ రైతులకు మార్కెట్ వ్యవస్థపై అవగాహన పెంపొందించేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతో ఉపయోగక రమని పేర్కొన్నారు. మున్సిపల్ చైర్ పర్సన్ కూడా రైతుల సంక్షేమానికి ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలను వివరించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ సభ్యులు,వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ యార్డు సిబ్బంది, రైతులు, వ్యాపారులు తదితరులు పాల్గొన్నారు.

# ఓ పాలకులారా... సింగరేణిని బ్రతికించండి...ఉద్యోగ ఉపాధి కల్పించండి

**కోల్ బెల్ట్ నిరుద్యోగ యువత రోదన-ఆవేదన**

**కొత్త భూగర్భ గనుల కేటాయింపుల కోసం డిమాండ్**

**మంచిర్యాల, 6, మే (ప్రజాజ్యోతి):**130 సంవత్సరాలకు పైగా చరిత్ర కలిగిన సింగరేణి సంస్థ కేవలం బొగ్గు తవ్వకాలకే పరిమితం కాకుండా లక్షలాది కుటుంబాల జీవనోపాధికి అండగా నిలిచిన అక్షర సత్యం. ప్రత్యక్షంగా ఉద్యోగాలు కల్పించడమే కాకుండా, పరోక్షంగా చిన్నా--పెద్ద వ్యాపారాల ద్వారా ఈ ప్రాంత ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేసిన ప్రధాన ఆధారంగా నిలిచింది. ఒకప్పుడు పూర్తిగా భూగర్భ (అండర్ గ్రౌండ్) గనులపై ఆధారపడి నడిచిన సింగరేణి, కార్మికులతో కళకళలాడేది. కార్మిక వాడల్లో జీవనం ఉత్సాహంగా ఉండేది. 1970 ప్రాంతంలో సుమారు 35 వేల మంది కార్మికులతో ప్రారంభమైన ఉపాధి అవకాశాలు, 1990 దశకానికి చేరుకునే సరికి లక్ష మందికి పైగా పెరిగాయి. ఆ కాలంలో ఒక్కో గని వేలాది మందికి ఉపాధి కల్పించేది. అయితే కాలక్రమేణా దేశవ్యాప్తంగా సంస్కరణలు ప్రారంభమవడంతో భూగర్భ గనుల స్థానంలో ఓపెన్ కాస్ట్ గనుల విస్తరణ పెరిగింది. భూగర్భ గనుల్లో ఒక గనికి 1500 నుంచి 2500 మంది వరకు ఉపాధి లభిస్తుండగా, ఓపెన్ కాస్ట్ గనుల్లో యంత్రాల ఆధారంగా కేవలం 300 నుంచి 500 మంది కార్మికులతోనే పనులు పూర్తవుతున్నాయి. ఫలితంగా గనులు కొనసాగుతున్నప్పటికీ ఉపాధి అవకాశాలు క్రమంగా తగ్గుముఖం పట్టాయి. ఈ పరిణామాలు సింగరేణి ప్రాంత యువతపై తీవ్ర ప్రభావం చూపుతున్నాయి. గనులు మూతపడటం, కొత్త గనుల ప్రారంభంలో జాప్యం, యాంత్రీకరణ పెరుగుదల ఇవన్నీ కలిసి నిరుద్యోగ సమస్యను మరింత పెంచుతున్నాయి.

**సింగరేణి చరిత్రలో కీలక మైలురాళ్లను పరిశీలిస్తే.......**

1889లో యెల్లందులో తొలి బొగ్గు గని ఆవిష్కరణ, తరువాత నిజాం కాలంలో అభివృద్ధి, స్వాతంత్ర్యం అనంతరం ప్రభుత్వ ఆధీనంలో విస్తరణ, తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు తరువాత ఉత్పత్తి సామర్థ్యాల పెంపు---ఇవన్నీ ఈ సంస్థ ప్రాముఖ్యతను చాటుతున్నాయి. దేశ విద్యుత్ అవసరాల్లో గణనీయమైన భాగాన్ని సింగరేణి బొగ్గు నెరవేర్చడం విశేషం. అయితే గత దశాబ్దంనర కాలంగా కొత్త గనుల కేటాయింపుల్లో జాప్యం కొనసాగుతుండటం పై కార్మిక వర్గాలు, నిరుద్యోగ యువత ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. భూగర్భ గనులను క్రమంగా మూసివేస్తూ ఓపెన్ కాస్ట్




గనులపై ఆధారపడటం వల్ల స్థానికులకు ఉద్యోగాలు తగ్గుతున్నాయని వారు పేర్కొంటున్నారు. రాష్ట్రంలో ప్రభుత్వ మార్పు జరిగినప్పటికీ కొత్త గనుల ప్రారంభంపై స్పష్టత లేకపోవడం యువతలో నిరాశను పెంచుతోంది. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలు అమలు కావడం లేదనే అసంతృప్తి వ్యక్తమవుతోంది. ఇక కాంట్రాక్టీకరణ, ఔట్‌సోర్సింగ్ విధానాల పెరుగుదలతో స్థిర ఉద్యోగాలు తగ్గిపోతున్నాయన్న విమర్శలు వినిపిస్తున్నాయి. మెడికల్ ఇన్వాలిడేషన్ వంటి విధానాలు నిలిపివేయడం వల్ల కార్మిక కుటుంబాలకు ఉపాధి అవకాశాలు తగ్గుతున్నాయని ఆరోపిస్తున్నారు.

**నూతన భూగర్భ గనుల అవసరం ఎందుకు....................?**

ఈ పరిస్థితుల్లో సింగరేణికి కొత్త గనులను కేటాయించడం అత్యవసరంగా మారింది. భూగర్భ గనుల పునరుద్ధరణ ద్వారా ఎక్కువ మందికి ఉపాధి, స్థానిక యువతకు ఉద్యోగ అవకాశాల పెంపు, ప్రాంతీయ ఆర్థిక వ్యవస్థ బలోపేతం, వలసలను తగ్గించే అవకాశాలు, విద్యుత్ భద్రతకు తోడ్పాటు లాంటివి . సింగరేణి కేవలం ఒక సంస్థ కాదు, ఇది లక్షలాది కుటుంబాల జీవితాధారం, తెలంగాణ కోల్ బెల్ట్ ప్రాంత ఆర్థిక నాడి. ఈ నేపథ్యంలో పాలకులు తక్షణ చర్యలు తీసుకుని కొత్త గనులను ప్రారంభించడంతో పాటు స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు కల్పించాలని కార్మిక కుటుంబాలు, నిరుద్యోగ యువత గట్టిగా డిమాండ్ చేస్తున్నారు. "సింగరేణి బతికితేనే మా బతుకు" అన్న నినాదంతో వారు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు.

# అక్రమ ఇసుక రవాణాపై డీవైఎఫ్ఐ ఆగ్రహం

**వార్తకు స్పందించిన అధికారులు -- ఇసుక కుప్పలు సీజ్**

**ఆసిఫాబాద్, మే 6 (ప్రజా జ్యోతి):**ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాంపూర్ గ్రామ సమీపంలోని మార్కెట్ యార్డు వద్ద అక్రమంగా ఇసుక రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖల అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని డీవైఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చాపిడి పురుషోత్తం తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి చలాన్ చెల్లించకుండా ఇసుక దందా కొనసాగిస్తూ ఖజానాకు గండికొడుతున్నారని ఆయన ఆరోపించారు. వెంటనే ఇసుక మాఫియాను అరికట్టాలని, లేనిపక్షంలో ఆందోళనలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు. ఈ విషయంపై వెలువడిన 'ప్రజా జ్యోతి' వార్తకు స్పందించిన రెవెన్యూ మరియు సంబంధిత శాఖల అధికారులు రాంపూర్ మార్కెట్ యార్డు సమీపంలో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కుప్పల



ను సీజ్ చేశారు. ఆర్ఐ సౌమ్య, జీపీవో రవి, ఉపసర్పంచ్ చాపిడి పురుషోత్తం, చల్లూరి మాధవ్ సమక్షంలో తనిఖీలు నిర్వహించి ఇసుకను స్వాధీనం చేసుకున్నారు. అక్రమ ఇసుక నిల్వలు, రవాణాపై చర్యలు కొనసాగుతాయని అధికారులు తెలిపారు.

# అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి ఘన విజయం

**భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతి**
**జాంబియాలో ప్రతిభ చాటిన సింగరేణి బృందం**
**సీఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి అభినందనలు**
**సోషల్ మీడియాలో ప్రశంసల వెల్లువ**
**రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ స్థాయిలో సత్తా**



**మంచిర్యాల, 6,మే (ప్రజా జ్యోతి):**జాంబియా దేశంలో ఇటీవల నిర్వహించిన అంతర్జాతీయ మైన్స్ రెస్క్యూ పోటీల్లో సింగరేణి రెస్క్యూ జట్టు అద్భుత ప్రతిభ కనబరిచి భూగర్భ రెస్క్యూ విభాగంలో ప్రథమ బహుమతిని సాధించింది. ప్రపంచంలోని పలు దేశాల జట్లు పాల్గొన్న ఈ పోటీల్లో భారత్ తరపున కోల్ ఇండియాతో పాటు సింగరేణి కూడా పాల్గొని విశేష ప్రతిభ చాటింది. దాదాపు రెండు దశాబ్దాల తర్వాత అంతర్జాతీయ వేదికపై సింగరేణి ఈ విజయాన్ని సాధించడం ప్రత్యేకంగా నిలిచింది.ఏప్రిల్ 30 నుండి మే 5 వరకు జరిగిన ఈ పోటీల్లో ఫైర్ ఫైటింగ్ (20 మార్కులు), రెస్క్యూ (20 మార్కులు), సాంకేతిక సహాయం (10 మార్కులు) విభాగాల్లో అద్భుత ప్రదర్శనతో సింగరేణి జట్టు అన్ని జట్లను మించి నిలిచింది.పోటీ వివరాల కారం,ముపులిరా పట్టణంలోని మోపాని సెంట్రల్ ట్రైనింగ్ సెంటర్‌లో 90 నిమిషాల టెక్నీషియన్ టెస్టులో సింగరేణి సభ్యుడు సాయి కృష్ణ కేవలం 52 నిమిషాల్లో పనిని పూర్తి చేసి ప్రతిభ చూపించాడు. కార్బన్ డయాక్సైడ్ అబ్జార్బ్ క్యానిస్టర్ లోపాలను సరిచేసి వేగంగా పూర్తి చేశాడు.అదేవిధంగా 700 మీటర్ల లోతులో నిర్వహించిన భూగర్భ రెస్క్యూ పోటీలో ప్రమాదానికి గురైన ఇద్దరిని వెతికి రక్షించే కార్యక్రమాన్ని రెండు గంటల లో పూర్తి చేయాల్సి ఉండగా, సింగరేణి జట్టు కేవలం 52 నిమిషాల్లో పూర్తి చేసింది. ఎల్ బెండ్ అమరిక, విద్యుత్ నిలిపివేత, మైన్ ప్లాన్ ఆధారంగా బాధితుల ఆచూకీ కనుగొనడం, స్పృహ లేని వ్యక్తికి శ్వాస అందించడం, గాయపడిన వ్యక్తిని ఉపరితలానికి తరలించడం వంటి చర్యలను సమర్థంగా నిర్వహించింది. ఈ సందర్భంగా ఈ ఘనత సాధించిన వారికి సీఎండీ అభినందనలు తెలిపారు.ఈ విజయంపై సింగరేణి ఛైర్మన్ అండ్ ఎండీ డాక్టర్ బుద్ధప్రకాష్ జ్యోతి రెస్క్యూ బృందాన్ని అభినందించారు. అలాగే కోల్ ఇండియాకు చెందిన డబ్ల్యుసిఎల్ జట్టుకు కూడా శుభాకాంక్షలు తెలిపారు.చైనా, కొలంబియా, జాంబియా, కెనడా, ఆస్ట్రేలియా, పోలాండ్ తదితర దేశాల జట్లు ఈ పోటీల్లో పాల్గొన్నాయి.ప్రత్యేక శిక్షణ -- బలమైన జట్టు రామగుండం మైన్స్ రెస్క్యూ స్టేషన్‌లో జనరల్ మేనేజర్ శ్రీనివాసరెడ్డి సారథ్యంలో జట్టుకు ప్రత్యేక శిక్షణ ఇచ్చారు. జట్టులో జి. ప్రమోద్ కుమార్, బి. నితిన్ కుమార్, ఎన్. భానుప్రసాద్, ఏ. శ్యాం కుమార్, ఆర్. శ్రీకాంత్, సి.హెచ్. సాయి కృష్ణ పాల్గొన్నారు. ట్రాన్స్‌లేటర్‌గా జి. రాజేందర్ రెడ్డి వ్యవహరించారు.ఇదే సమయంలో ఫస్ట్ ఎయిడ్ విభాగానికి న్యాయనిర్ణేతగా సింగరేణికి చెందిన డాక్టర్ రాజేశ్వర్‌ను అంతర్జాతీయ నిర్వాహకులు ఆహ్వానించడం గర్వకారణంగా నిలిచింది. సింగరేణి జట్టు ఈ ఘన విజయంపై ఉద్యోగులు, అధికారులు సోషల్ మీడియాలో అభినందనలు వెల్లువెత్తుతున్నాయి.

## రాంపూర్‌లో అక్రమ ఇసుక కుప్పలు స్వాధీనం

**ఇసుక మాఫియా బిజినెస్‌గా మారింది: ఉపసర్పంచ్ పురుషోత్తం**



**ఆసిఫాబాద్, మే 6 (ప్రజా జ్యోతి):**కొమరం భీం ఆసిఫాబాద్ జిల్లా రెబ్బెన మండలం రాంపూర్ గ్రామ శివారులో అక్రమంగా నిల్వ చేసిన ఇసుక కుప్పలను అధికారులు స్వాధీనం చేసుకున్నారు. మార్కెట్ యార్డు సమీపంలో నిల్వ ఉంచిన ఇసుకను ఆర్‌ఐ సౌమ్య సీజ్ చేశారు.ఈ సందర్భంగా ఉపసర్పంచ్ చాపిడి పురుషోత్తం మాట్లాడుతూ, ప్రాంతంలో కొంతకాలంగా ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నప్పటికీ సంబంధిత శాఖలు పట్టించుకోవడం లేదని ఆరోపించారు. రెవెన్యూ, భూగర్భ జల శాఖ, పోలీసులు నిర్లక్ష్యం వహించడంతో ఇసుక మాఫియా మరింత విస్తరిస్తోందని తెలిపారు.వాగుల నుంచి ఇసుకను తవ్వి నిల్వ చేసి ఇతర ప్రాంతాలకు అధిక ధరలకు విక్రయిస్తున్నారని పేర్కొన్నారు. అనుమతులు లేకుండా ఇసుక తవ్వకాలు జరగడం వల్ల ప్రభుత్వ ఖజానాకు నష్టం కలుగుతుండటంతో పాటు గ్రామాల్లో భూగర్భ జలాల స్థాయి పడిపోతుందని ఆందోళన వ్యక్తం చేశారు.ఇసుక మాఫియా ఒక వ్యాపారంగా మారిందని, అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారిని గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జీపీవో రవి, చల్లూరి మాధవ్, సదాశివ్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా పోచమ్మ విగ్రహ ప్రతిష్టాపన

-పాల్గొన్న ఆడే గజేందర్



**నేరడిగొండ, మే 06 (ప్రజాజ్యోతి)::**మండలంలోని తర్నం గ్రామంలో పోచమ్మ ఆలయ విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమం బుధవారం అత్యంత వైభవంగా జరిగింది. ఈ ఆధ్యాత్మిక కార్యక్రమానికి బోథ్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆడే గజేందర్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన గ్రామస్తులతో కలిసి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి, మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భక్తిభావం వల్ల గ్రామాల్లో ప్రశాంతత నెలకొంటుందని, తర్నం గ్రామ అభివృద్ధికి తన వంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, గ్రామ పెద్దలు, యువకులు మరియు మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు. భక్తుల రాకతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

## ఉపాధి హామీ పనులను పరిశీలించిన ఎంపీడీఓ



**జన్నారం,మే6(ప్రజాజ్యోతి)** మండలంలోని కిష్టాపూర్,ధర్మారం గ్రామాల్లో జరుగుతున్న ఉపాధి హామీ పనులను బుధవారం రోజున ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ ఏపీవో రవీందర్ తో కలిసి పరిశీలించారు. కిష్టాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని ఫారెస్ట్ ఏరియాలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన నూతన పర్కోలేషన్ ట్యాంక్ (పి.టి) పనులను,నీటి సంరక్షణ చెరువు పనులను పరిశీలించారు.భూగర్భ జలాలు పెంపొందించే లక్ష్యంతో అటవీ ప్రాంతంలో ఈ నూతన పీటీ పనులు ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎంపీడీఓ ఉమర్ షరీఫ్ మాట్లాడుతూ ఎండ తీవ్రత నుండి ఉపశమనం కల్పించేందుకు పని ప్రదేశంలో నీడ కోసం షామియానా ఏర్పాటు చేయాలన్నారు.పనుల నాణ్యత, కూలీల హాజరు, క్లస్టర్ల నిర్వహణను వారు క్షేత్రస్థాయిలో పరిశీలించారు. పనులను వేగవంతం చేయాలని, కూలీలకు మంచినీరు, ప్రథమ చికిత్స కిట్ వంటి సౌకర్యాలు తప్పనిసరిగా అందుబాటులో ఉంచాలని సిబ్బందికి సూచించారు.నాణ్యతా ప్రమాణాలు పాటించాలని ఆదేశించారు.ఈ పీటీ నిర్మాణం పూర్తైతే చుట్టుపక్కల ప్రాంతాల్లో భూగర్భ జలమట్టం పెరిగి రైతులకు మేలు జరుగుతుందని తెలిపారు.

## చిట్టరేట్, సోయంగూడలో శ్యామ్ నాయక్ పర్యటన

**తాగునీటి సమస్య పరిష్కారానికి కృషి**
**పిల్లలకు ఉన్నత విద్య అందించాలని సూచన**



**ఆసిఫాబాద్ మే 6:(ప్రజా జ్యోతి** ఆసిఫాబాద్ జిల్లా వాంకిడి మండలం వెల్గి గ్రామ పంచాయతీ పరిధిలోని చిట్టరేట్, సోయంగూడ గ్రామాల్లో ఆసిఫాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి అజ్మీరా శ్యామ్ నాయక్ బుధవారం పర్యటించి గ్రామస్థుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు.గ్రామాల్లో ప్రధానంగా తాగునీటి సమస్య ఎదుర్కొంటున్నామని గ్రామస్థులు విన్నవించారు. దీనిపై స్పందించిన శ్యామ్ నాయక్.. ప్రజా ప్రభుత్వంలో ప్రతి గ్రామానికి మౌలిక వసతులు కల్పిస్తామని, తాగునీటి సమస్య పరిష్కారానికి జిల్లా ఉన్నతాధికారులతో మాట్లాడతానని హామీ ఇచ్చారు.విద్యతోనే సమాజంలో మార్పు వస్తుందని, తల్లిదండ్రులు పిల్లలను ఉన్నత చదువులు చదివించాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి తాము కట్టుబడి ఉన్నామన్నారు.కార్యక్రమంలో ఉప సర్పంచ్ దీపక్ ముండే, సీనియర్ నాయకుడు ఎండీ నిజాం, మండల కాంగ్రెస్ నాయకులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకల్లో పాల్గొన్న టీయూడబ్ల్యూజే ప్రతినిధులు

**నూతన వధూవరులను ఆశీర్వదించిన జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్**

**జర్నలిస్టు చౌహాన్ రామేశ్వర్ కుమారుడి వివాహం**



**ఆసిఫాబాద్, మే 6 ప్రజా జ్యోతి** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా లింగాపూర్ మండల మన తెలంగాణ జర్నలిస్టు, టీయూడబ్ల్యూజే (ఐజేయు) జిల్లా కార్యవర్గ సభ్యుడు చౌహాన్ రామేశ్వర్ కుమారుడి వివాహం బుధవారం జిల్లా కేంద్రంలోని ప్రేమల గార్డెన్‌లో ఘనంగా జరిగింది. ఈ వివాహ వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ జర్నలిస్టు సంఘం టియుడబ్ల్యూజె –ఐజెయు జిల్లా అధ్యక్షుడు అబ్దుల్ రహమాన్, టీయూడబ్ల్యూజే ప్రతినిధులతో కలిసి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అక్రిడేషన్ కమిటీ మెంబర్ ఇట్యాల ప్రకాష్ గౌడ్, టీయూడబ్ల్యూజే జిల్లా కోశాధికారి అదప సతీష్, టీయూడబ్ల్యూజే ప్రతినిధులు ఆర్ తిరుపతి, మిలిన్ కుమార్, అరుణ్ కుమార్, పాత్రికేయులు తదితరులు పాల్గొన్నారు.

## సత్ఫలితాలు ఇస్తున్న భైంసా ప్రజావాణి

**ఫిర్యాదు దారులతో కిక్కిరిసిన భైంసా ఎస్పీ క్యాంపు ఆఫీసు**

**జిల్లా ఎస్పీ ని కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు భారీగా పోటెత్తిన ఫిర్యాదు దారులు**




**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 6 ,( ప్రజాజ్యోతి ).** ఈరోజు భైంసా క్యాంపు ఆఫీస్ లో నిర్వహించిన గ్రీవెన్స్ డే సందర్భంగా ఫిర్యాదు దారులు జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిలను కలిసి సమస్యలను విన్నవించుకునేందుకు ప్రజలు భైంసా ఎస్పీ క్యాంపు కార్యాలయానికి పోటెత్తారు. ప్రజలు తమ సమస్యలను నేరుగా ఎస్పీకి తెలియజేయాలనే ఉద్దేశంతో భైంసా సబ్ డివిజన్ లోని వివిధ ప్రాంతాల నుండి 16 మంది ఫిర్యాదుదారులు వారి సమస్యలను విన్నవించేందుకు భైంసా క్యాంపు రావడం జరిగింది. దీంతో క్యాంపు ఆఫీస్ మొత్తం ఫిర్యాదు దారులతో నిండి పోయింది. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల ప్రతి ఒక్క ఫిర్యాదుదారుడి సమస్యను ఎంతో ఓర్పుతో, శ్రద్ధగా విని,సంబంధిత పోలీసు అధికారులకు వెంటనే విచారణ జరిపి, న్యాయపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. సమస్యల పరిష్కారంలో ఎలాంటి ఆలస్యం లేకుండా పనిచేయాలని, బాధితులకు న్యాయం జరిగేలా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని పోలీసు అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా తమ సమస్యలను నేరుగా వినిపించుకునే అవకాశం కల్పించినందుకు ఫిర్యాదుదారులు ఆనందం వ్యక్తం చేస్తూ జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల కు కృతజ్ఞతలు తెలిపారు.

# తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమ కారులకు 25 వేల పెన్షన్, ఇంటి స్థలం వెంటనే మంజూరు చేయాలని డిమాండ్

**ఎన్నికల సమయంలో మేనిఫెస్టోలో పేర్కొన్న హామీలను రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి:**

**తెలంగాణ ఉద్యమకారుల తో కలిసి నిరసన వ్యక్తం చేసిన ఉద్యమకారుల రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్:**







**మే 26, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి)నియో జకవర్గంలోని దహెగాం మండల కేంద్రంలో రైతు వేదికలో తెలంగాణ ఉద్యమకారులు పుల్లం నారాయణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఉద్యమ కారుల వేదిక సమావేశాన్ని తెలంగాణ ఉద్యమ కారుల వేదిక రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ ముఖ్యఅతిథిగా పాల్గొని ఘనంగా నిర్వహించారు. అనంతరం ఉద్యమ కారు లతో కలిసి తెలంగాణ ఉద్యమకారుల రాష్ట్ర వైస్ చైర్మన్ తోడేటి శంకర్ గౌడ్ ఈ సందర్భంగా మాట్లాడు తూ.. తెలంగాణ రాష్ట్ర సాధనలో కీలక పాత్ర పోషించిన ఉద్యమకారుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లి పరిష్కరించేందుకు తాము కట్టుబడి ఉన్నా మని అన్నారు. ఉద్యమం లో పాల్గొన్న ప్రతి ఉద్యమ కారుడికి న్యాయం జరిగే వరకు ఆందోళనలు ముమ్మరం చేస్తామని అన్నారు. ఉద్యమకారు లకు అవసరమైన గుర్తిం పు సదుపాయాలు కల్పించేందుకు సమిష్టిగా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. అదేవిధం గా తెలంగాణ రాష్ట్ర సాధనఎన్నికల సమయం లో ప్రస్తుత రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల ను అమలు చేయడంలో విఫలమైందని తీవ్ర విమ ర్శలు చేశారు. తెలంగాణ ఉద్యమకారులకు 25 గజాల ఇంటి స్థలం,నెలకు రూ. 25,000 పింఛన్ ఇవ్వాలని మేనిఫెస్టోలో పేర్కొన్నప్పటికీ ఇప్పటి వరకు అమలు చేయలేద ని ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఇచ్చిన మాట నిలబెట్టుకోవాలని సూచించారు. ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం సభలో పలువురు ఉద్యమకారులు పాల్గొని తమ అభిప్రాయాలను వ్యక్తపరిచారు. తెలంగాణ సాధన కోసం చేసిన త్యాగాలను తలుచుకుంటూ ప్రభుత్వం ఉద్యమకారుల సంక్షేమానికి మరింత ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు పుల్లం నారాయణ రాష్ట్ర మహిళ ఉపాధ్యక్షురాలు శాంత లక్ష్మి, రాష్ట్ర జెండర్ సెక్రెటరీ మహిళా పరిషత్ స్వాతి, దైగాం మండల అధ్యక్షులు దుర్గం దేవిదాస్, లగ్గం దామోదర్ మండల ఉపాధ్యక్షులు సుంకరి వెంకటేష్, మండల జనరల్ సెక్రెటరీ కే.లింగయ్య,రాటే రవీందర్,జుంబె సాంబయ్య,కడారి నారాయణ కేక.మల్లేశం, మేకల అర్జయ్య,మేకల మల్లేష్,,గంధం ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది

**సమయపాలన పాటించి వైద్యం కోసం ఆసుపత్రికి వచ్చే పేషంట్ లకు మెరుగైన సేవలు అందించాలి**

**కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కలెక్టర్ కె. హరిత:**









**మే 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి::** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్(టి) నియోజకవర్గంలోని చింతల మానేపల్లి మండలం గంగాపూర్ గ్రామంలో బాబాపు ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ కె. హరిత. మందుల నిలువ గది, వార్డులు,ఆసుపత్రి పరిసరాలను సందర్శించి హాజరు రిజిస్టర్ రికార్డు లను పరిశీలించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలలో విధులు నిర్వహించే వైద్య సిబ్బంది సమయపాలన పాటించి వైద్యం కోసం వచ్చే ప్రజల కు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని జిల్లా కలెక్టర్ కె. హరిత అన్నారు .ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఆసుపత్రికి వచ్చే ప్రతి పేషెంట్ కు సమయానికి సరైన చికిత్స అందేలా వైద్య సిబ్బంది కృషి చేయాలని అన్నారు . ఎండల తీవ్రత దృష్ట్యా ఆసుపత్రిలో సరిపడా ఓఆర్ఎస్ ప్యాకెట్లు అందుబాటులో ఉంచాలని, ఎండదెబ్బ తగిలిన వారికి వెంటనే చికిత్స అందించాలని తెలిపారు. ఆరోగ్య కార్యకర్తలు, ఆశా వర్కర్లు, సూపర్వైజర్లు తమ పరిధిలోని గ్రామాలను ప్రతిరోజు సందర్శించి, గర్భిణీలు బాలింతల ఆరోగ్య పరిస్థితిని పర్యవేక్షిస్తూ, వారికి అందిస్తున్న వైద్య సేవల వివరాలను నమోదు చేయాలని అన్నారు . ప్రజలకు ఎండల ప్రభావంపై అవగాహన కల్పించాలని సూచించారు. అలాగే, అవసరమైన మందులను నిల్వలను అందుబాటులో ఉంచాలని అన్నారు , ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. సిబ్బంది సమయపాలన పాటించాలని అన్నారు. విదులకు ఆలస్యంగా వచ్చే వారి పై చర్యలు తీసుకుంటామని అన్నారు ఈ కార్యక్రమంలో వైద్యులు,సిబ్బంది, పాల్గొన్నారు. అనంతరం కలెక్టర్ మండలంలోని దిందా గ్రామ సమీపంలో గల ప్రాణహిత నదిని పరిశీలించారు. నదిలో నీటి ప్రవాహ వివరాలను స్థానికులను అడిగి తెలుసుకున్నారు దిందా గ్రామం వద్ద వాగుపై నిర్మాణంలో ఉన్న హై లెవెల్ వంతెన పనులను పరిశీలించారు పనులను నాణ్యతతో చేపట్టాలన్నారు పనులను శరవేగంగా పనులను చేపట్టాలని అన్నారు. ఇంజనీరింగ్ అధికారులు ప్రతిరోజూ పనులను పర్యవేక్షించాలని సూచించారు. ఈ వంతెన నిర్మాణం పూర్తయితే గ్రామస్తులు చాల కాలం నుండి ఎదురుకుంటున్న రవాణా సమస్య తీరిపోతుందని అన్నారు ఈ కార్యక్రమములో సంబందిత శాఖల అధికారులు గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ నివారణకు ప్రజలు సహకరించాలి సర్పంచ్ కూనేరు భూమన్న



**సారంగాపూర్,మే06, ప్రజా జ్యోతి** మండల కేంద్రంలో స్టీల్ బ్యాంకును ప్రారంభించిన సర్పంచ్ కోనేరు భూమన్న, ముఖ్య అతిథిగా ఎంపీ ఓ అజీజ్ ఖాన్ హాజరయ్యారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ శుభకార్యాలలో స్టీల్ ప్లేట్స్ ను వాడాలని, ప్లాస్టిక్ ను వాడకం వల్ల అనేక అనర్థాలు ఉన్నాయని, ప్లాస్టిక్ ని వాడకం తగ్గిస్తే నే మానవ మునగడ, వన్యప్రాణి, భూసార సంరక్షణ పెరుగుతుంది అన్నారు.సర్పంచ్ ఆధ్వర్యంలో తీసుకున్న ఈ కార్యక్రమం చాలా ఉత్తమమైనదని కొనియాడారు. మిత్ర టింబర్ డిపో వారు బ్యాగులను అందించారు.గ్రామంలో గల ప్రతి ఒక్కరు బ్యాగులనే తీసుకువెళ్లి తమకు కావలసిన సామాగ్రిని కొనుగోలు చేయాలని,చెత్త టాబ్బు లను పంపిణీ చేసిరు.కిరాణా షాపులలో ప్లాస్టిక్ సంచులు,ప్లాస్టిక్ ప్లేట్స్ అమ్మకూడదని సర్పంచ్ గ్రామపంచాయతీ సభ్యులు వినతి పత్రాలను కూడా అందించరు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కృష్ణారెడ్డి, వార్డ్ సభ్యులు, పంచాయతీ కార్యదర్శి కృష్ణ,,ఆశా కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## నూతన గ్రామ పంచాయతీ భవనాలు ప్రారంభించిన ఎమ్మెల్యే



**ఉట్నూర్, మే 6(ప్రజాజ్యోతి)** ఉట్నూర్ మండలంలోని దొంగ చింత,హీరాపూర్ (జె,)నర్సాపూర్ (జె) గ్రామ పంచాయతీల్లో నూతనంగా నిర్మించిన గ్రామపంచాయతీ భవనాలను బుధవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పూజలు చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నూతన సర్పంచులకు శాలువాతో సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్తుల సమస్యలు తెలుసుకున్నారు, అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ వేసవి లో నీటి ఎద్దడి లేకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ప్రతి ఒక్కరు వేసవి జాగ్రత్తలు తీసుకోవాలని,అత్యవసర పనులు ఉంటే తప్ప బయటికి రావొద్దు అన్నారు.రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వంలోనే గ్రామాలు అభివృద్ధిచెందుతున్నాయని ,ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలుజరుగుతున్నాయని ,గ్రామాల్లో ఎలాంటి సమస్యలు ఉన్న పరిష్కారానికి సర్పంచ్ లు కృషి చేయాలి,అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచులు అధికారులు,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## డ్రోన్ సాంకేతికతతో వ్యవసా యంలో విప్లవాత్మక మార్పులు

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**



**ఆదిలాబాద్ బ్యూరో, మే 6, (ప్రజా జ్యోతి )**దేశంలో ఎక్కడా లేని విధంగా వ్యవసాయ రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిపుచ్చుకోవడం ద్వారా రైతులు తక్కువ పెట్టుబడి తో ఎక్కువ లాభాలను ఆర్జించవచ్చని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం తాంసి మండలం పొన్నారి గ్రామంలో ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ విశ్వవి ద్యాలయం, భారత వ్యవసాయ పరిశోధనా మండలి సంయుక్తంగా కృషి విజ్ఞాన కేంద్రం నిర్వహించిన "డ్రోన్ సాంకేతికత ద్వారా నువ్వుల విత్తే విధానం" ప్రదర్శనను ఆయన పరిశీలించి వివరాలను వివరాల పై ఆరాతీశారు. ఈ సందర్భంగా డ్రోన్ ద్వారా విత్తనాలుచల్లే ప్రక్రియను ఆయన స్వయంగా పరిశించి, డ్రోన్ ఏ విధంగాపని చేస్తుంది, విత్తనాలను ఎంత వేగంగా, ఎంత సమానంగా చల్లుతుంది అనే అంశాలపై శా స్త్రవేత్తలు కలెక్టర్ కు వివరించారు. అనంతరం కలెక్టర్ మా ట్లాడుతూ, సాంప్రదాయ పద్ధతుల్లో విత్తనాలు విత్తడం వల్ల సమయం, శ్రమతో పాటు విత్త నాలవృథా ఎక్కువగా ఉంటుందని, డ్రోన్ల వాడకం ద్వారా వీటిని సమర్థవంతంగా అధిగ మించవచ్చని అన్నారు. డ్రోన్ల ద్వారా విత్తనాలు చల్లడం, మందుల పిచికారీ చేయడం వల్ల కూలీల కొరత సమస్య తీరడమే కాకుండా, సాగు ఖర్చు గణనీయంగా తగ్గ తుందని వివరించారు. వినూత్న ఆవిష్కరణలను రైతులకు చేరువ చేసేందుకు జిల్లా యంత్రాంగం, కృషి విజ్ఞాన కేంద్రం నిరంతరం కృషి చేస్తున్నాయని, రైతులు ఈ తరహా ఆధునిక యంత్రాలను వినియోగించు కోవాలని సూచించారు. 202 5-26 ఆర్థిక సంవత్సరానికి గానూ ఖర్చు తక్కువతో కూడిన పరిష్కారాలను రైతులకు చూ పేందుకు ఈ క్షేత్రస్థాయి ప్రదర్శ న ఎంతగానో దోహద పడు తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో ఇచ్చోడ ఆత్మ చైర్మన్ కొడాల నారాయణ, ప్రొఫెసర్ జయ శంకర్ యూనివర్సిటీ శాస్త్రవే త్త రాంగోపాల్ వర్మ, హకా మే నేజర్ వెంకటే శ్వర్లు, జేడీఏ శ్రీ ధర్ స్వామి, గ్రామ సర్పంచ్ భూమన్న, రైతు కేమలక్ష్మణ్, ఏవో రవీందర్, పలువురు శాస్త్ర వేత్తలు, రైతులు పాల్గొన్నారు.

## ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన నూతన డీఆర్వో స్రవంతి



**ఆదిలాబాద్ బ్యూరో,మే 6 (ప్రజా జ్యోతి)**ఆదిలాబాద్ జిల్లా నూతన జి ల్లా రెవెన్యూ అధికారిగా (డి ఆర్ ఓ) బాధ్యతలు స్వీకరించి న స్రవంతి బుధవారం జిల్లా కలెక్టర్ రాజర్షి షా ని వారి ఛాం బర్‌లో మర్యాదపూర్వకంగా కలిశారు.బాధ్యతలు స్వీకరించిన అనంతరం కలెక్టర్‌కు పు ష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ రాజర్షిషా ఆమెకు శు భాకాంక్షలు తెలుపుతూ, జిల్లా పాలనలో, రెవెన్యూ అంశాలలో చురుకైన పాత్ర పోషించాలని సూచించారు.

# వ్యవసాయ మార్కెట్ కమిటీ సదుపాయాల్ని రైతులు వినియోగించుకోవాలి

## మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్

**ఖానాపూర్ మే 6( ప్రజా జ్యోతి)**రైతులు తమ పంటలకు సరైన ధర పొందేందుకు మార్కెట్ సదుపాయాలను వినియోగించుకోవాలని ఖానాపూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పడిగల భూషణ్ అన్నారు తెలంగాణప్రజా ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజా పాలన -- ప్రగతి ప్రణాళికలో భాగంగా రైతు వారోత్సవాల సందర్భంగా బుధవారం ఖానాపూర్ వ్యవసాయ మార్కెట్ యార్డులో "వ్యవసాయ ఉత్పత్తుల మార్కెటింగ్ అవకాశాలు"పై నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో పాల్గొన్న సందర్భంగా మాట్లాడారు కేంద్ర ప్రభుత్వం 2025-26 సంవత్సరానికి నిర్ణయించిన కనీస మద్దతు ధరల( ఎం ఎస్ పి ) వివరాలను తెలియజేస్తూ, వరి (గ్రేడ్-ఎ )కు రూ.2389, సాధారణ వరికి రూ.2369, పత్తికి రూ.8110 వరకు, కందులకు రూ.8000, శనగలకు రూ.5875, మొక్కజొన్నకు రూ.2400 మద్దతు ధరలు ఉన్నాయని వివరించారు. మార్కెట్‌లోఎం.ఎస్.పి కంటే తక్కువ ధర ఉన్నప్పుడు సీసీఐ , మార్కుఫెడ్ నాఫెడ్ సంస్థల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామని తెలిపారు. వీటిని పూర్తిస్థాయిలో రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు ఖానాపూర్ మార్కెట్ యార్డులో రైతులకు తాగునీరు, మరుగుదొడ్లు, ఎలక్ట్రానిక్ కాంటాలు, మాయిశ్చర్ మీటర్లు, ప్యాడీ క్లీనర్లు వంటి సదుపాయాలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. గోదాముల ద్వారా పంటలను నిల్వ చేసుకునే సౌకర్యం కల్పించడంతో పాటు గిడ్డంగి రశీదు ఆధారంగా రైతులు 75 శాతం వరకు లేదా గరిష్టంగా రూ.2 లక్షల వరకు వడ్డీ రహిత రుణం పొందవచ్చని చెప్పారు.రైతు బీమా పథకం ద్వారా



ప్రమాదవశాత్తు మరణం సంభవించినప్పుడు రూ.1 లక్ష వరకు పరిహారం అందుతుందని తెలిపారు. అలాగే పంట నాణ్యత ప్రమాణాలను పాటించడం ద్వారా మాత్రమే పూర్తి మద్దతు ధర లభిస్తుందని, వరి తేమ శాతం 17% లోపు, మొక్కజొన్న 12% లోపు, శనగలు 14% లోపు ఉండాలని సూచించారు.ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ అధికారులు, మార్కెట్ కమిటీ సభ్యులు, రైతులు, రైస్ మిల్లర్లు, ట్రేడర్లు, హమాలీలు పాల్గొన్నారు. కార్యక్రమం ద్వారా రైతులకు మార్కెటింగ్ రంగంలో కొత్త అవకాశాలు, ప్రభుత్వ పథకాలపై అవగాహన పెరిగిందని నిర్వాహకులు తెలిపారు. ఈ ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ మాజీద్ మాజీ మున్సిపల్ చైర్మన్ లు అంకం రాజేందర్ రాజుర సత్యం కౌన్సిలర్ నిమ్మల రమేష్ పిఏసిఎస్ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి నాయకులు గొర్రె గంగాధర్ రైతులు తదితరులు పాల్గొన్నారు

## పెళ్లి వేడుకలో మాజీ మంత్రి జోగు రామన్న - ఎమ్మెల్యే అనిల్ జాదవ్



**నేరడిగొండ, మే 06 ప్రజాజ్యోతి :** నేరడిగొండ మండలం రాజుర గ్రామంలో బుధవారం సందడి నెలకొంది. బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సహోదరి, జాదవ్ గణేష్ దంపతుల కుమార్తె వివాహ వేడుక వైభవంగా జరిగింది. ఈ వేడుకకు ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి జోగు రామన్న, మాజీ మంత్రి అమర్ సింగ్ తిలవత్ హాజరయ్యారు. నూతన వధూవరులను మాజీ మంత్రులు పుష్పగుచ్ఛాలతో అభినందించి, అక్షింతలు వేసి నిండు నూరేళ్లు సుఖసంతోషాలతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు. ఈ వివాహ వేడుకలో ఎమ్మెల్యే అనిల్ జాదవ్‌తో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు, రాజకీయ నాయకులు, స్థానిక నాయకులు మరియు భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొన్నారు. పెళ్లికి విచ్చేసిన అతిథులను, స్థానిక ప్రజలను మాజీ మంత్రులు ఆత్మీయంగా పలకరించి కుశలప్రశ్నలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తన కుటుంబ వేడుకకు విచ్చేసిన ప్రతి ఒక్కరికీ పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు.

## వైకల్యాన్ని జయించి పదో తర గతిలో సత్తా చాటిన సాయి చ రణ్

**జిల్లా కలెక్టర్ రాజర్షి షా అభి నందనలు**



**ఆదిలాబాద్ బ్యూరో,మే 6 (ప్రజా జ్యోతి)** శారీరక వైకల్యం ఆశయానికి అడ్డంకి కాదని పట్టుదలతో ని రూపించిన విద్యార్థి మార్కొండు సాయి చరణ్‌ను జిల్లా కలెక్టర్ రాజర్షి షా ప్రత్యేకంగా అభి నందించారు. బుధవారం కలెక్టరేట్ కార్యాలయంలో కలెక్టర్‌ను సాయి చరణ్ మర్యాద పూర్వకంగా కలిశారు. గతంలో జరిగి న ఒక విద్యుత్ ప్రమాదంలో రెండు చేతులను కోల్పోయినప్పటికీ, అధైర్యప డకుండా చదువును కొనసా గించి పదో తరగతి ఫలితాల్లో 417 మార్కులు సాధించిన సాయి చరణ్ ప్రతిభను ఈ సందర్భంగా కలెక్టర్ కొనియా డారు.ఆదిలాబాద్ పట్టణం శాంతినగర్‌కు చెందిన పొచ్చ న్న కుమారుడైన సాయి చర ణ్, స్థానిక సీ.బీ.ఆర్ మోడల్ స్కూల్‌లో పదో తరగతి పూర్తి చేశాడు. విధి వంచించినా, ప్ర కృతి వైపరీత్యం తన చేతుల ను దూరం చేసినా.. ఆత్మవి శ్వాసాన్నే పెట్టుబడిగా మల చుకున్నాడు. ఎవరి సహాయం లేకుండా, తల్లిదండ్రుల ప్రోత్సాహం, గురువుల సహకా రంతో పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచి అందరినీ ఆశ్చ ర్యపరిచాడు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సాయి చరణ్ సాధించిన విజయం సామాన్యమైనది కాదని, జిల్లా లోని విద్యార్థులందరికీ అతను ఒక గొప్ప స్ఫూర్తిప్రదాత అని అన్నారు. వైకల్యం అనేది శరీరానికే పరిమితమని, మనసులో దృఢ సంకల్పం ఉంటే ఏదైనా సాధించవచ్చని చరణ్ నిరూపించాడ న్నారు. ఆయన భవిష్యత్తులో మరిన్ని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ, జిల్లా యంత్రాంగం తరపున అతడికి పూర్తి మద్దతు ఉంటుందని కలెక్టర్ హామీ ఇచ్చారు.

## కౌట్ల(బి) ఆలూరు పిఎసిఎస్ చైర్మన్ లుగా బాధ్యతల స్వీకరణ



**సారంగాపూర్, మే 06,ప్రజా జ్యోతి** మండలంలో కౌట్ల(బి )పిఏసిఎస్ చైర్మన్ గా అయిర నారాయణరెడ్డి,ఆలూరు పిఏసిఎస్ చైర్మన్ గా మాణిక్ రెడ్డి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. రాష్ట్రంలో పిఏసిఎస్ ల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం ఎన్నికల ద్వారా నియమించాల, నామినేట్ ద్వారా చైర్మన్ లను నియమించాల అనే ఆలోచనలో ఉండెను. చివర కు పదవీకాలం అయిపోయిన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలకు తిరిగి పూర్వ చైర్మన్ లకు తిరిగి బాధ్యతలు చేపట్టారు.వీరితో పాటు డైరెక్టర్లు కూడా బాధ్యతలు చేపట్టరు.బాధ్యతలు చేపట్టిన చైర్మన్ లు మాట్లాడుతూ రైతులకు వరి, మొక్కజొన్న కొనుగోలు కేంద్రాలలో త్వరితగతంగా కొనుగోలు చేయించడం, రైతులకు ఇబ్బందులు లేకుండ చూడడం జరుగుతుందని అన్నారు. సకాలంలో రుణాలు అందే విధంగా చూస్తామని తెలిపారు. బాధ్యతలు స్వీకరించిన చైర్మన్లను నాయకులు,రైతులు, సీఈవోలు అభినందించరు.

## పేదల కల ఇందిరమ్మ ఇళ్లుతో సాకారం

**ప్రతి యొక్క పేదోడికి గూడు కల్పించడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం**

**ఆదిలాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి**



**తలమడుగు, మే 6, (ప్రజా జ్యోతి)**పేదోడు కంటున్న కలలను సాకారం చేసేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ళను నిర్మిస్తోందని, ప్రతి పేదవాడికి ఉండడానికి గూడు కల్పించడమే లక్ష్యంగా ముందుకు వెళుతుందని ఆదిలాబాద్ మార్కెట్ క మిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి అన్నారు.తలమడుగు మండలం కజ్జర్ల గ్రామంలో బుధవారం ఘనంగా ఇందిరమ్మ ఇళ్లను ఆదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి ప్రారంభించారు. పేదల సొంతింటి కల సాకారం కావాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రతిష్టా త్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల పథకంలో భాగంగా తల మడుగు మండలం కజ్జర్ల గ్రామంలో నూతనంగా నిర్మించిన ఇందిరమ్మ ఇళ్లను ముఖ్యఅతిథిగా అదిలాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ బోరంచు శ్రీకాంత్ రెడ్డి పాల్గొని స్థానిక సర్పంచ్ నేముల నారాయణరెడ్డి తో కలిసి రిబ్బన్ కట్ చేసి గృహాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, అర్హులైన ప్రతి పేదవాడికి ఇందిరమ్మ ఇళ్లు అందేలా ప్రభుత్వం కృషి చే స్తుందని తెలిపారు. ప్రభుత్వం మంజూరు చేసిన అనతి కాలంలోనే ఇల్లును పూర్తిచేసిన యజమానిని ఆయన ఈసందర్భంగా అభినందించారు. ఈ కార్యక్రమం లో పాల్గొన్న కాంగ్రెస్ కుటుం బసభ్యులకు, గ్రామ ప్రజలకు, లబ్ది దారులు గుమ్ముల పెంటమ్మ – శ్రీకాంత్ దంపతులు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు కార్యకర్తలు పాల్గొనారు.

## బక్రీద్ సందర్భంగా పశువుల అక్రమ రవాణా నిరోధానికి కట్టుదిట్టమైన చర్యలు

**గంజాల్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల**



**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 6 ,( ప్రజాజ్యోతి ).**బక్రీద్ పండుగ సందర్భంగా పశువుల అక్రమ రవాణాను అరికట్టేందుకు జిల్లా వ్యాప్తంగా పోలీసులు కట్టుదిట్టమైన తనిఖీలు చేపట్టారు. ఈ క్రమంలో గంజాల్ టోల్ ప్లాజా వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్‌ను జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా చెక్ పోస్ట్ వద్ద విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందికి ఎస్పీ పలు సూచనలు చేశారు. వాహనాలను పూర్తిగా తనిఖీ చేయాలని, అనుమానాస్పద వాహనాలను ఆపి సరైన పత్రాలు పరిశీలించాలని ఆదేశించారు. ముఖ్యంగా పశువుల రవాణాకు సంబంధించిన నిబంధనలు తప్పనిసరిగా పాటించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు.అక్రమంగా పశువుల రవాణా జరిపే వారిపై కఠిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. చెక్ పోస్టుల వద్ద 24 గంటల పర్యవేక్షణ కొనసాగిస్తూ ఎలాంటి అక్రమ కార్యకలాపాలకు అవకాశం లేకుండా అప్రమత్తంగా ఉండాలని సిబ్బందిని జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ ఆదేశించారు.ఈ ఆకస్మిక తనిఖీలో జిల్లా ఎస్పీ డా.జి.జానకి షర్మిల, ఐపీఎస్ తో పాటు నిర్మల్ డిఎస్పీ శ్రీనివాస్, సిబ్బంది ఉన్నారు.

## మార్కెట్ గోదాములను తనిఖీ చేసిన కలెక్టర్ భవేశ్ మిశ్రా





**సారంగాపూర్, మే 06, ప్రజా జ్యోతి** మండలం లోని మార్కెట్ యార్డ్ లో గల ఏఎంసి గోదాములను వరి ధాన్యం నిలువ కోసం తనిఖీ చేసిన కలెక్టర్ భవిష్ మిశ్రా. వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని కొనుగోలు చేసిన ధాన్యాన్ని గోదాములలో నిలువ ఉంచాలని అవి సరిగా ఉన్నాయా లేవాఅని అధికారులను అడిగి తెలుసుకొన్నారు.వచ్చేది వర్షాకాలం అని ముందు జాగ్రత్త గ నిలువ సామర్థ్యం వాటిపై అధికారులకు పలు సూచనలను ఇచ్చరు.అనంతరం మొక్కజొన్న కొనుగోలు విధానాలపై అడిగి తెలుసుకోన్నరు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్,ఎంపీడీవో లక్ష్మీకాంత్,డిఎం, మార్కెట్ సీఈవో నావవత్, దుందా, వెలుగు సిబ్బంది,శ్రీతదితరులు పాల్గొన్నారు.

# వేసవిలో విద్యార్థుల విజ్ఞాన వికాసానికి 'స్నేహ' హస్తం

**జిల్లా కలెక్టర్ రాజర్షిషా**




**ఆదిలాబాద్ బ్యూరో,మే 6 (ప్రజా జ్యోతి)** జిల్లాలో గ్రామీణ ప్రాంత విద్యార్థుల విజ్ఞాన వికాసం కోసం జిల్లా యంత్రాంగం 'స్నేహవేసవి సెలవుల శిబిరాన్ని' వినూత్నంగా నిర్వహిస్తోందనీ జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. బుధవారం కలెక్టరేట్ సమా వేశ మందిరంలో ఆయన అధ్యక్షతన ఈ శిబిరాల సన్నా హకాలపై సమన్వయ సమీక్ష సమావేశం జరిగింది. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, విద్యార్థులు కేవలం పుస్తక పఠనానికే పరిమితం కాకుండా ఆటపాటలు, సృజనాత్మక కార్యక్రమాల ద్వారా విజ్ఞానాన్ని పొందేలా ఈ శిబిరాలను తీర్చిదిద్దినట్లు తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ సెర్ప్ సంయుక్త ఆధ్వర్యంలో, అంతర్జాతీయ సంస్థ యునిసెఫ్ తెలంగాణ ప్రభుత్వ సహకారంతో ఈ శిబిరాలు జరగనున్నాయన్నారు. మారుమూల ప్రాంతాల్లోని విద్యార్థులకు సైతం ఈ శిబిరాలు చేరేలా ప్రత్యేక శ్రద్ధ వహించాలని, గ్రామ స్థాయిలో విస్తృత ప్రచారం కల్పించాలని అధికారులను ఆదేశించారు. అన్ని శాఖల అధి కారులు పరస్పర సహకారంతో పనిచేసి ఈ వేసవి శిబిరాలను విజయవంతం చేయాలని, విద్యార్థులు తమ సెలవు లను వృథా చేసుకోకుండా ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ పిలుపు నిచ్చారు. ఈ సమావేశంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, డీఆర్డీఏ పీడీ రవీందర్, డిహెచ్ఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, వివిధ శాఖల అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యం





**జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్ బ్యూరో,మే 6 (ప్రజా జ్యోతి)** నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని జిల్లా కలెక్టర్ రాజర్షిషా అన్నారు. రాష్ట్ర క్రీడలు, యువజన సేవల శాఖ ఆధ్వర్యంలో బుధవారం తెలంగాణ మైనారిటీ గురుకుల బాలికల పా ఠశాలలో నిర్వహించిన భారీజాబ్ మేళా కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, నిరుద్యోగ యువతకు స్థానికంగానే ఉపాధి అవకాశాలను కల్పించాలనే సంకల్పంతో ప్రభుత్వం ఇలాంటి మెగా జాబ్ మేళాలను నిర్వహిస్తోందని తెలిపారు. యువత కేవలం ప్రభుత్వ ఉద్యోగాల కోసమే వేచిచూడ కుండా, ప్రైవేటు రంగంలో ఉన్న అపారమైన అవకాశాలను సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా స్థిరపడాలని ఆకాంక్షించారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో సాంకేతిక నైపుణ్యాలు ఎంతో కీలకమని, చదువుతో పాటు కమ్యూనికేషన్ స్కిల్స్,వృత్తిపరమైన మెళకువలను పెంపొందించుకుంటే ఉన్నత శిఖ రాలను అధిరోహించవచ్చని యువతకు దిశానిర్దేశం చేశారు. నియామక పత్రాలు అందుకున్న వారు క్రమశిక్షణతో ఉన్నతంగా స్థిరపడాలన్నారు. అంతకుముందు వివిధ కంపె నీలు ఏర్పాటు చేసిన స్టాల్‌లను క్షేత్రస్థాయిలో పరిశీలించి, కంపెనీ ప్రతినిధులతో మాట్లాడి ఎంపిక ప్రక్రియ గురించి అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఉద్యోగాలకు ఎంపి కైన అభ్యర్థులకు నియామక పత్రాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ రాజేశ్వర్, మున్సిపల్ చైర్ పర్సన్ బం డారి అనూష, మార్కెట్ కమిటి చైర్మన్ శ్రీకాంత్ రెడ్డి, జిల్లా యువజన క్రీడల అధికారి శ్రీనివాస్, ఉపాధి కల్పన అధికారి మిల్కా, యువత, నిరుద్యోగులు, జిల్లా అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఖానాపూర్ మండలంలో ఎమ్మెల్యే నిర్మల్ జిల్లా డిసిసి అధ్యక్షులు వెడ్మ బొజ్జు పటేల్ పర్యటన



**ఖానాపూర్ మే 6 (ప్రజా జ్యోతి )** ఖానాపూర్ నియోజకవర్గం శాసనసభ్యులు నిర్మల్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మండలంలో పలు కార్యక్రమాల్లో నేడు గురువారం పాల్గొననున్నారు ఉదయం 11 గంటలకు ఖానాపూర్ మండలం పాత ఎల్లపూర్ గ్రామంలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తారు. ఉదయం 11 గంటల 30 నిమిషాలకు ఖానాపూర్ మండలం సత్తెనపల్లి గ్రామంలో రైతు వారోత్సవము లో భాగంగా డ్రోన్ వ్యవసాయ నూతన పరికారాలపై అవగాహన కార్యక్రమంలో భాగంగా ముఖ్య అతిథిగా హాజరవుతారు మధ్యాహ్నం 12 గంటలకు ఖానాపూర్ మండలం లోని మస్కాపూర్ ,సుర్జాపూర్, మేడమ్ పల్లి, బాదనకుర్తి గ్రామాలలో ఐకెపి ఆధ్వర్యంలో వరి కొనుగోలు కేంద్రాలను ప్రారంభిస్తారు. అలాగే మధ్యాహ్నం 1 గంట 30 నిమిషాలకు ఖానాపూర్ మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో కల్యాణ లక్ష్మి షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ చేస్తారని ఎమ్మెల్యే పి ఆర్ ఓ ఒక ప్రకటనలో తెలిపారు

## మార్కెట్ కమిటీ చైర్మన్ తో కలిసి పని చేస్తా

**మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష**



**ఆదిలాబాద్ టౌన్,మే 6,( ప్రజా జ్యోతి)**రైతులు వ్యాపారస్తులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించేందుకు ధనవంతుగా మార్కెట్ కమిటీ చైర్మన్ తో కలిసి పని చేస్తానని ఆదిలాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనుష సతీష్ అన్నారు. తెలంగాణ ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక 99 రోజుల యాక్షన్ ప్లాన్‌లో భాగంగా బుధవారం అదిలాబాద్ పట్టణంలోని వ్యవసాయ మార్కెట్ యార్డులో నిర్వహించిన కార్యక్రమంలో మార్కెట్ చైర్మన్ శ్రీకాంత్ రెడ్డితో కలిసి మున్సి పల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండారి అనూష మాట్లాడుతూ అదిలాబాద్ ప ట్టణంలోని మార్కెట్ యార్డు లో గల సౌకర్యాల రూపకల్పనకు ఎప్పుడు అందుబాటులో ఉంటామని క్లీనింగ్, నీటి సమ స్య కానీ ఎలాంటి సమస్యలు ఉన్నా ఎల్లవేళలా సహకరిం చుకుంటామని, రైతులకు ఎల్లప్పుడు అందుబాటులో ఉం టామని తెలిపారు.

## నిరుద్యోగులు అందివచ్చిన అ వకాశాలను సద్వినియోగం చే సుకోవాలి

**మున్సిపల్ చైర్ పర్సన్ అనూష సతీష్**






**ఆదిలాబాద్ బ్యూరో, మే 6, (ప్రజా జ్యోతి)** ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలు దొరకడం చాలా కష్టమని అంది వచ్చిన అవకా శాలను సద్వినియోగపరు చుకుంటూ ఉద్యోగాల్లో స్థిరపడాలని మున్సిపల్ చైర్ పర్సన్ బండారి అనూష సతీష్ అన్నారు. అదిలాబాద్ లోని కేఆర్కే కాలనీలో గల తెలం గాణ మైనారిటీ రెసిడెన్షియల్ బాలికల పాఠశాలలో నిర్వ హించిన మెగా జాబ్ మేళాలో జిల్లా కలెక్టర్ రాజర్శి షాతో కలిసి మున్సిపల్ చైర్పర్సన్ బండారి అనూష సతీష్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రవేట్ సంస్థల్లో ఉద్యోగ అవకాశాల కోసం జిల్లాయం త్రాంగం చేస్తున్న కృషి అభినం దనీయం అన్నారు. నిరుద్యోగ యువత సైతం ప్రైవేట్ కంపెనీలో ఉద్యోగాలు సాధిస్తూస్థి రపడాలని ఆకాంక్షించారు. దూర భారాలను చూడకుండా ముందుగా ఉద్యోగంలో చేరి తమ నైపుణ్యాలను మెరుగు పరుచుకోవాలని సూచించారు. ప్రతిసారి జాబ్ మేళాలో నిరుద్యోగులు హాజర వుతున్నారని, కానీ దూర భారం కారణంగా ఎవరు కూడా ఉద్యోగంలో చేరడం లేదన్నారు. నిరుద్యోగులు వచ్చిన అవకా శాలను సద్వినియోగ పరుచు కుంటూ వారిలో ఉన్ననైపు ణ్యాలను మెరు గుపరుచు కోవాలని సూచించారు.

# జిల్లా అభివృద్ధిలో కలెక్టర్ అభిలాష అభినవ్ ముద్ర

**జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఘనంగా వీడ్కోలు సన్మానం**

**నిర్మల్ జిల్లా ప్రతినిధి ,మే 6 ,( ప్రజాజ్యోతి ).**నిర్మల్ జిల్లా కలెక్టర్‌గా విశేష సేవలందించి బదిలీపై వెళ్తున్న కలెక్టర్ అభిలాష అభినవ్‌కు బుధవారం సాయంత్రం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా యంత్రాంగం ఆధ్వర్యంలో ఆత్మీయ వీడ్కోలు సన్మాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు అధికారులు మాట్లాడుతూ కలెక్టర్ అభిలాష అభినవ్ నిర్మల్ జిల్లాలో బాధ్యతలు చేపట్టిన నాటి నుండి పరిపాలనలో తనదైన ముద్ర వేశారని కొనియాడారు. ప్రజా సమస్యల పరిష్కారంలో ఆమె చూపిన చొరవ, ప్రభుత్వ పథకాలను క్షేత్రస్థాయిలో ప్రజలకు చేరవేసేందుకు తీసుకున్న చర్యలు ప్రశంసనీయమని పేర్కొన్నారు. విపత్తుల సమయంలో సమర్థవంతమైన చర్యలు తీసుకోవడం, అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడం, శాఖల మధ్య సమన్వయం సాధించడం ద్వారా జిల్లాను రాష్ట్ర స్థాయిలో ముందంజలో నిలిపారని అధికారులు గుర్తు చేసుకున్నారు. సన్మాన గ్రహీత కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, భావోద్వేగానికి లోనయ్యారు. నిర్మల్ జిల్లాలో పనిచేయడం తనకు ఒక మధురమైన అనుభవమని తెలిపారు. జిల్లా అభివృద్ధిలో ప్రతి అధికారి, సిబ్బంది అందించిన సహకారం మరువలేనిదని పేర్కొన్నారు. "టీమ్‌వర్క్‌తోనే



మనం లక్ష్యాలను సాధించగలిగాం. నిర్మల్ ప్రజల ఆదరాభిమానాలు ఎప్పటికీ గుర్తుంటాయి. పాలనలో పారదర్శకతకు ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు చేరువయ్యే ప్రయత్నంలో నాకు సహకరించిన ప్రతి ఒక్కరికీ ధన్యవాదాలు," అని తెలిపారు. అనంతరం అధికారులు ఆమెకు శాలువాలు కప్పి, పుష్పగుచ్ఛాలు అందజేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు బి. వెంకటేశ్వర్లు, కిషోర్ కుమార్, సబ్ కలెక్టర్ సంకేత్ కుమార్, ఆర్డీవోఅ రత్నకళ్యాణి, సిపిఓ జీవరత్నం, వివిధ శాఖల జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది పాల్గొన్నారు.

# గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న కార్యక్రమాల లక్ష్యాల ను సాధించాలి

## సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు





**ఉట్నూరు, మే 6, (ప్రజా జ్యోతి)** సమగ్ర గిరిజనాభివృద్ధి సంస్థ-ఉట్నూర్ పరిధిలోని గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న కార్యక్రమాల లక్ష్యాలను పూర్తి స్థాయిలో సాధించాలని సమగ్ర గిరిజన అభివృద్ధి సంస్థ ప్రాజెక్టు అధికారి మంద మకరందు అన్నారు. బుధవారం కొమురం భీంకాంప్లెక్స్‌లోని పి. ఎం.ఆర్.సి. సమావేశ మందిరంలో గిరిజన అభివృద్ధి సంస్థ, ఉట్నూర్ ఆధ్వర్యంలో గిరిజన సహకార సంస్థ కార్యక్ర మాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రాజెక్టు అధికారి మాట్లాడుతూ గిరిజన ప్రాంతాలలో అమలు చేస్తున్న సహకార సంస్థ కార్యక్రమాలు లక్ష్యాలను సాధించే విధంగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. గిరిజనుల జీ వనోపాధి మెరుగుపరిచే దిశగా మైనర్ ఫారెస్ట్ ప్రొడ్యూస్ సేకరణ, కొనుగోలు, నిల్వ, మార్కెటింగ్ అంశాలలో పారదర్శ కత పాటించాలని, గిరిజనులకు న్యాయమైన ధరలు అందేలా చర్యలు తీసుకోవాలని, మధ్యవర్తుల జోక్యాన్ని పూర్తిగా నివారించాలని తెలిపారు. గిరిజన సహకార సంస్థ ద్వారా అందిస్తున్న సేవలు ప్రతి గ్రామానికి చేరేలా కార్యాచరణ ప్రణాళిక రూపొందించాలని, గిరిజనులకు అవగాహన కా ర్యక్రమాలు నిర్వహించి ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను వివరించాలని తెలిపారు. వన ఉత్పత్తుల విలువ, ఆధారిత ఉత్పత్తుల తయారీపై దృష్టి సారించాలని తెలిపారు. సమీ క్షలో భాగంగా అధికారులు తమ పరిధిలో చేపట్టిన పనుల పురోగతిని వివరించి, పనుల నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలను ప్రాజెక్ట్ అధికారి దృష్టికి తీసుకురాగా ప్రాజెక్టు అధికారి స్పందిస్తూ సమస్యల పరిష్కా రానికి తక్షణ చర్యలు తీసుకోవడం జరుగుతుందనితెలిపారు. లక్ష్య సాధనలో నిర్లక్ష్యం, అలసత్వం వహించే అధికారులపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈకార్యక్రమంలో సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కెరమెరి ఉపాధి హామీ ఉద్యోగుల తాత్కాలిక తొలగింపు

**జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు**

**మే 6, సిర్పూర్ (టి) నియోజకవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లాలోని కెరమెరి మండలం కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనుల నిర్వహణలో నిర్లక్ష్యం వహించిన ఉపాధి హామీ మండల అదనపు ప్రోగ్రాం అధికారి జి. మల్లయ్య, ఇద్దరు సాంకేతిక సహాయకులు బి. అక్కా నాయక్, ఆదే అరవింద్ లను తాత్కాలికంగా విధుల నుండి తొలగించినట్లు జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి దత్తారావు ఒక ప్రకటనలో తెలిపారు. కెరమెరి మండలంలోని కేస్లాగూడ గ్రామంలో చేపట్టిన పర్కులేషన్ ట్యాంక్ నిర్మాణంలో పలువురు కూలీలు హాజరు కాకున్నా హాజరు అయినట్లుగా నమోదు చేసిన దానిపై వచ్చిన ఫిర్యాదు మేరకు అసిస్టెంట్ విజిలెన్స్ అధికారితో గ్రామంలో విచారణ జరిపించి, సిబ్బంది నిర్లక్ష్యం వహించినట్లుగా నివేదిక సమర్పించడంతో తదుపరి ఆదేశాలు వచ్చే వరకు ఉపాధి హామీ విధుల నుండి తాత్కాలికంగా తొలగించడం జరిగిందని తెలిపారు. ఇంచార్జ్ ప్రోగ్రాం అధికారిగా వలిపిరెడ్డి నగేష్, ఇంజనీరింగ్ కన్సల్టెంట్ గా నాగోరావు వ్యవహరిస్తారని తెలిపారు.

## చింతగూడ రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలి యని రైలు తగిలి ఒకరి మృతి

**మృతదేహాన్ని సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రి మార్చరి గదిలో భద్ర పరిచాం**

**కాగజ్నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే. సురేష్ గౌడ్:**



**మే 6, సిర్పూర్ (టి) నియోజక వర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొ మురం భీం ఆసిఫాబాద్ జిల్లా సిర్పూర్ (టి) నియో జకవర్గం లోని సిర్పూర్ కాగజ్నగర్ మండలం చింతగూడ గ్రామ రైల్వే గేట్ సమీపంలో గుర్తు తెలియని రైలు బండి తగిలి ఒకరు మృతి మృతి చెందారని కాగజ్నగర్ రైల్వే హెడ్ కానిస్టే బుల్ కేసురేష్ గౌడ్ తెలిపారు. వారు తెలిపిన వివరాల ప్రకా రం ఒక గుర్తు తెలియని మగ మనిషి వయసు అందాజా 30 నుండి 35 సంవత్సరాలు గల వ్యక్తి చింతగూడ, రైల్వే గేట్ సమీ పంలో మంచిర్యాల నుండి బల్లర్ష వైపు వెళ్లే ఏదో గుర్తు తెలియ ని రైలు బండి తగిలి తలకు బలమైన గాయాలయి ఉండగా, అట్టి వ్యక్తిని చికిత్స నిమిత్తం ప్రభుత్వ హాస్పిటల్ సిర్పూర్ కాగజ్నగర్ కు ప్రైవేట్ వెహికల్ లో, తరలించగా డ్యూటీ డాక్టర్ పరిశీలించి అప్పటికే మరణించినట్లు ధ్రువీకరించారని రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే సురేష్ గౌడ్ తెలిపారు. మృతుని వద్ద ఎలాంటి ఆధారాలు లభించలేదని అన్నారు. ఎత్తు 5"5 ఇంచులు నల్లని డబ్బాలు గల తెల్లని ఫుల్ షర్ట్, బ్లాక్ లోయర్ ధరించి ఉన్నాడని తెలిపారు. చామన చాయరంగు దేహం కలదని అన్నారు. మృతుని బంధువుల సమాచార కొరకు మృతదేహాన్ని సిర్పూర్ (టి) ప్రభుత్వ ఆసుపత్రి మార్చరి గదిలో భద్రపరచడం జరిగిందని కాగజ్నగర్ రైల్వే హెడ్ కానిస్టేబుల్ కే సురేష్ గౌడ్ తెలిపారు. కేసు నమోదు చేసి ఇన్వెస్టిగేషన్ చేస్తున్నామని అన్నారు. మృతి చెందిన ఇట్టి వ్యక్తి సమాచారం తెలిసినచో కింద పేర్కొన్న చరవాణి నెంబర్: 9948481902, 8712658605 లకు సమాచారము ఇవ్వాలని సూచించారు.

## రైతుల కష్టాల పట్టడం లేదు

**వరంగల్ :** వరంగల్ వేదికగా జరిగిన 'రైతు సంగ్రామ సదస్సు'లో కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నిప్పులు చెరిగారు. వరంగల్ జిల్లా కాకతీయ పౌరుషాల గడ్డ అని కొనియాడిన కేటీఆర్, ఇక్కడి నుంచే కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలపై పోరాటాన్ని ఉధృతం చేస్తామని ప్రకటించారు. నాలుగేళ్ల క్రితం వరంగల్‌లో కాంగ్రెస్ ప్రకటించిన 'రైతు డిక్లరేషన్' ఒక నయవంచన అని, అది కేవలం ఓట్ల కోసమే చేసిన 'కొంగజపం' అని ఆయన మండిపడ్డారు. డిక్లరేషన్‌లో ఇచ్చిన 34 హామీలను గాలికొదిలే శారని, వంద రోజుల్లోనే నెరవేరుస్తామని చెప్పి నెలలు గడుస్తున్నా అతీగతీ లేదని ధ్వజమెత్తారు. కాంగ్రెస్ మాటలు నమ్మి ఓట్లు వేసిన రైతులు నేడు అరిగోస పడుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రైతు డిక్లరేషన్‌ను ఒక బోగస్ చిత్తు కాగితంగా అభివర్ణించిన కేటీఆర్... ప్రభుత్వం నిర్వహిస్తున్న రైతు మేళాలను 'దగా మేళాలు'గా సంబోధించారు. కేసీఆర్ హయాంలో ఎకరాకు రూ. 10 వేలు అందిస్తే, రూ. 15 వేలు ఇస్తామని నమ్మబలికిన కాంగ్రెస్.. నేడు కనీసం ఉన్న సౌకర్యాలను కూడా అందించ లేకపోతోందని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇప్పటికి 69 సార్లు ఢిల్లీకి వెళ్లారని, కానీ రాష్ట్ర రైతు ప్రయోజనాల కోసం ఒక్క పైసా కూడా తీసుకురాలేదని ఆక్షేపిం చారు. రైతుల సహనాన్ని పరీక్షించవద్దని, వడ్ల కొనుగోళ్లలో జాప్యం జరిగితే కాంగ్రెస్ నేత లను గ్రామాల్లో రైతులు తరిమికొట్టే రోజులు దగ్గర్లోనే ఉన్నాయని ఆయన హెచ్చరించారు.

# భూ రికార్డులపై సమగ్ర శిక్షణ

**భూమి చట్టాలు, రికార్డులపై పోలీస్ శాఖకు అవగాహన కల్పించిన రెవెన్యూ అధికారి నలందప్రియ**

**భూ మాఫియా మోసాలపై తీసుకోవాల్సిన చర్యలపైది శానిర్దేశం**

**కొనుగోలుదారులు తప్పని సరిగా సరిచూసుకోవాల్సిన పత్రాలపై వివరాలు**

**విలేజ్ మ్యాప్, టిప్పన్, సేత్వార్ వంటి ప్రాథమిక రికార్డుల వివరణ**

**వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా పోలీసు అధికారులకు శిక్షణ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్**






**ఆదిలాబాద్ బ్యూరో,మే 6, (ప్రజా జ్యోతి)** జిల్లాలో భూమి కొనుగోలు విక్రయాలకు సంబంధించిన చట్టాలు, రెవెన్యూ రికార్డులు, భూమాఫియా నేరాల నివారణపై అవగాహన కల్పించేందుకు జిల్లా ఎస్పీ అఖిల్ మహాజ న్ ఐపీఎస్ ఆధ్వర్యంలో వీడి యో కాన్ఫరెన్స్ ద్వారా శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ తరపున భీంపూర్ తహసీల్దార్ నలందప్రియ పాల్గొని పోలీసు అధికారులకు సమగ్ర శిక్షణ అందించారు. భూమి యాజమాన్య చరిత్ర, గతంలో అమల్లోకి వచ్చిన భూ చట్టాలు, వాటి పరిమితులపై వివరించారు.అదేవిధంగా పాస్‌బుక్, టైటిల్ డీడ్, పట్టాదార్ పాస్ బుక్, పహాని (అడంగల్), ఎం కంబరెన్స్ సర్టిఫికేట్ (ఈసీ) వంటి ముఖ్య రికార్డుల ప్రాము ఖ్యతను తెలియజేశారు. విలేజ్ మ్యాప్, టిప్పన్, సేత్వార్ వంటి ప్రాథమిక రికార్డులను పరిశీలించడం అవసరమని సూచించారు. భూమాఫియా నేరస్తులు చేసే మోసాలు, ముఖ్యంగా నకిలీ పత్రాలు, జిపి ఏ దుర్వినియోగం వంటి అంశా లపై అవగాహన కల్పించి, వాటిని అరికట్టేందుకు తీసుకోవాల్సిన చర్యలను వివరించారు. ట్రైబల్, ఏజెన్సీ భూములు, ల్యాండ్ సీలింగ్ యాక్ట్, ఇనాం రద్దు చట్టాలు, భూధాన్ భూ ములు, అసైన్ చేసిన భూము లపై కూడా పూర్తి అవగాహన కల్పించారు. అలాగే ఆర్ ఓ ఆర్, ధరణి వంటి భూరికార్డు వ్యవస్థలపై వివరించారు.ఈ సందర్భంగా భూమి సంబంధిత కేసుల్లో చట్టబద్ధంగా చర్యలు తీసుకోవాలని జిల్లా ఎస్పీ అధికారులకు, సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు. జిల్లాలోని ఎస్ఐలకు, సీఐలకు శిక్షణ అందించినందుకు గాను జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ శాలువాతో సన్మానించి, బహుమతి ప్రధానం చేసి అభి నందించారు. ఈ కార్యక్రమంలో ఉట్నూర్ ఎఎస్పీ రుత్విక్ సాయి కొట్టే, డిఎస్పీ ఎల్. జీవ న్ రెడ్డి, శిక్షణ ఐపిఎస్ రాహుల్ కాంత్, సిఐలు, ఎస్ఐలు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

## చింతల్ లో సంచలనంగా మర్డర్

**హైదరాబాద్ :** హైదరాబాద్‌లోని జీడిమెట్ల పోలీస్టేషన్ పరిధిలో జరిగిన హత్య సంచలనంగా మారింది. హత్య జరిగిన తీరు తాజాగా సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. సహజీవనం చేస్తున్న వ్యక్తిని అత్యంత కిరాతకంగా నిద్రలోనే పరలోకానికి పంపేశారు తల్లీ,కొడుకులు. శవాన్ని మాయం చేసే క్రమంలో ఇంటి ఓనర్‌కు అనుమానం రావడంతో పోలీసులకు చిక్కారు. దీంతో మొత్తం మర్డర్ స్కెచ్ బయటపడింది.చింతల్ అంబేద్కర్ నగర్‌లో శివారెడ్డి అనే వ్యక్తితో పదేళ్ల క్రితం గార్లపల్లి అరుణకు పరిచయం ఏర్పడింది. బాలానగర్‌లోని సూర్య ఇంజనీరింగ్ వర్క్‌లో ఇద్దరూ పని చేస్తుండగా ఏర్పడిన పరిచయం కాస్తా, సహజీవనం వరకూ వెళ్లింది. గత పదేళ్లుగా ఇద్దరూ కలిసే ఉంటున్నారు. శివారెడ్డితో పరిచయానికి ముందే అరుణకు, సాయిరత్నం అనే కొడుకున్నాడు. తల్లి,కొడుకూ వాళ్లు ఉంటున్న ఇంట్లోనే శివారెడ్డికి ఆశ్రయం కల్పించారు. అలా బాలానగర్ సమీపంలో ఒకే ఇంట్లో ఉంటున్న ముగ్గురూ ఇటీవల చింతల్ అంబేద్కర్ నగర్‌కు ఇల్లు మారారు.రోజూ మద్యం సేవించే అలవాటున్న శివారెడ్డి , తప్పతాగి ఇంటికొచ్చి అరుణను , ఆమె కుమారుడు సాయిరత్నాన్ని విపరీతంగా వేధించేవాడు. మానసికంగా , శారీరకంగా చిత్రహింసలకు గురిచేసేవాడు. అలా శివారెడ్డి వేధింపులు భరించలేని తల్లి, కొడుకులూ కలసి శివారెడ్డిని హతమార్చేందుకు ప్లాన్ చేశారు. హత్య చేయాలనుకున్న నాటి నుంచి పక్కా ప్లాన్‌తో ముందుకెళ్లారు తల్లీ , కొడుకులు . ముందుగా యూట్యూబ్ వీడియోలను చూసిన కొడుకు సాయిరత్నం, శివారెడ్డిని ఎలా చంపాలనేది ప్లాన్ చేశాడు. యూట్యూబ్ వీడియోల తల్లికి చూపించిన హత్యకు ప్లాన్ చెప్పాడు. గూగుల్ సహాయంతో కత్తి ఎక్కడ కొనాలి, హత్య తరువాత ఎలా తప్పించుకోవాలనేది రూట్ మ్యాప్ సైతం సిద్ధం చేసుకున్నారు. అనుకున్నది అనుకున్నట్లుగా అమలు చేసేందుకు ఈనెల 3వ తేది అర్ధరాత్రి దాటిన తరువాత, రోజూ మాదిరి తప్పతాగి ఇంటికొచ్చిన శివారెడ్డికి ఏమాత్రం అనుమానం

## లోపాలను ఎత్తి చూపడమే జర్నలిజం

**హైదరాబాద్ :** అంతర్జాతీయ జర్నలిస్టుల సమాఖ్య 100వ వార్షికోత్సవ కాంగ్రెస్ వేడుకల్లో సీనియర్ జర్నలిస్ట్ సిల్వేరి శ్రీశైలం హాజరయ్యారు. ఫ్రాన్స్ రాజధాని పారిస్‌లో 3 రోజుల పాటు జరిగిన చారిత్రాత్మక సదస్సులో ప్రపంచవ్యాప్తంగా ఉన్న మీడియా రంగం ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చించారు. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలంటే మీడియా బలంగా వుండాలని.... 'ప్రజాస్వామ్యానికి మీడియా నాలుగో స్తంభమని తెలిపారు. లోపాలను నిర్భయంగా ఎత్తిచూపడమే పత్రికల ఉద్దేశ్యమని..., ఇటీవల కాలంలో ఈ 'నిర్భీతి'కి భారీ మూల్యం చెల్లించాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. అణచివేతను ప్రశ్నించే స్వతంత్ర మీడియా సంస్థలు, జర్నలిస్టులపై దేశద్రోహం, యుఎపిఎ వంటి కఠిన చట్టాలను ప్రయోగించడం ఆందోళనకరమన్నారు. . సమాచార ప్రవాహాన్ని అడ్డుకోవడం ద్వారా వాస్తవాలను బయటకు రాకుండా చేసే ప్రయత్నంలో భాగమేనని... . జర్నలిస్టులపై భౌతిక దాడులు, బెదిరింపులు ఆన్‌లైన్ వేధింపులు పెరిగాయని, ముఖ్యంగా రాజకీయంగా సున్నితమైన అంశాలపై వార్తలు రాసే వారు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు.. మారుతున్న సాంకేతిక కాలంలో జర్నలిజం ఎదుర్కొంటున్న సవాళ్లు, డిజిటల్ యుగంలో వార్తా సేకరణలోని సాధకబాధకాలు వంటి అంశాలపై చర్చించనున్నట్టు సిల్వేరి శ్రీశైలం తెలిపారు. భవిష్యత్తు తరాల జర్నలిస్టులకు ఒక దిశానిర్దేశం చేయనున్న ఇలాంటి అత్యున్న త స్థాయి సదస్సులో పాల్గొనడం ద్వారా లభించే అనుభవం, మన దేశంలో బాధ్యతాయుతమైన, పారదర్శకమైన జర్నలిజాన్ని మరింత బలోపేతం చేసేందుకు దోహదపడుతుంది ఆయన అన్నారు.పత్రికా స్వేచ్ఛ అనేది కేవలం జర్నలిస్టుల హక్కు మాత్రమే కాదు, సమాచారం తెలుసుకోవాలనే పౌరుల ప్రాథమిక హక్కు.పత్రికా స్వేచ్ఛ, జర్నలిస్టుల భద్రత గురించి చర్చిస్తున్న తరుణంలో, భారతీయ మీడియా ఎదుర్కొంటున్న సవాళ్లను, సాధించిన విజయాలను ఈ అంతర్జాతీయ వేదికపై వినిపించే అవకాశం

## సుదీర్ఘ కాలం నుండి ఎదుర్కొంటున్న తమ సమస్యల పరిష్కారం కొరకు మద్దతు ఇవ్వాలని

**సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు కు వినతిపాత్రం సమర్పించిన**

**జిల్లా జేఏసీ కమిటీ ఔట్సోర్సింగ్ ఉద్యోగులు:**

**సానుకూలంగా స్పందించి రాబోయే అసెంబ్లీ సమావే శాల్లో మాట్లాడుతా శాసన సభ్యులు పాల్వాయి హరీష్ బాబు:**



**మే 6,సిర్పూర్ (టి) నియోజ కవర్గ ప్రతినిధి ప్రజాజ్యోతి:** కొమురం భీం ఆసిఫాబాద్ జిల్లా అవుట్సోర్సింగ్ ఉద్యో గుల జేఏసీ కమిటీ ఆధ్వర్యం లో తమ సమస్యల పరిష్కా రం కొరకు సిర్పూర్ (టి) ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావుకు నివాసానికి వెళ్లి శాసనసభ్యులు హరీష్ బాబు కు మర్యాదపూర్వకంగా కలి సి వినతి పత్రం సమర్పించారు.అనంతరం ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జిల్లా జాయింట్ కమిటీ ఉద్యోగులు మాట్లాడుతూ అవుట్‌సోర్సింగ్ ఉద్యోగులు ఎదుర్కొంటున్న దీర్ఘకాలిక సమస్యల పరిష్కారం కొరకు మద్దతు తెలిపాలని ఎమ్మెల్యేకు విన్నవించారు.సానుకూల స్పందించిన ఎమ్మెల్యే పాల్వాయి హరీష్ రావు వినతిపత్రాన్ని స్వీకరించి మీ యొక్కసమస్యలను రాబోయే అసెంబ్లీ సమావే శాలలో ఖచ్చితంగా మాట్లాడుతానని అన్నారు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు.ఈకార్యక్రమం లో ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ కమిటీ జిల్లా అధ్య క్షులు సిహెచ్ రామచందర్ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్, మున్సిపాలిటీ, ఇరిగేషన్, డిఈఓ,ఫారెస్ట్ అదేవిధంగా వివిధ శాఖల ఉద్యోగులు పాల్గొన్నారు.

## క్రిషాంక్ కు బెయిల్

**హైదరాబాద్ :** బీఆర్ఎస్ నేత మన్నె క్రిశాంక్‌కు తెలంగాణ హైకోర్టులో ఊరట లభించింది. ఇటీవల జరిగిన కొన్ని పరిణామాల నేపథ్యంలో నమోదైన కేసుల్లో ఆయనకు న్యాయస్థానం బెయిల్ మంజూరు చేసింది. కేసు వివరాల్లోకి వెళితే... కూకట్‌పల్లిలో కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రాజేంద్ర కుమార్ నివాసం వద్ద గొడవ పడ్డారనే ఆరోపణలపై పోలీసులు క్రిశాంక్‌ను అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. దీనికి అదనంగా, 2024లో పేట్ బషీరాబాద్ పోలీస్ స్టేషన్‌లో నమోదైన ఒక పాత కేసులో కూడా పోలీసులు పీటీ వారెంట్ జారీ చేసి ఆయనను మేడ్చల్ కోర్టులో హాజరుపరిచారు. ప్రభుత్వ వ్యతిరేక పోస్టులు పెట్టడం, అధికారులను దూషించడం వంటి అంశాలపై ఈ కేసులు నమోదయ్యాయి. ప్రస్తుతం చంచల్‌గూడ జైలులో ఉన్న క్రిశాంక్, వీటిపై బెయిల్ కోరుతూ హైకోర్టును ఆశ్రయించారు.హైకోర్టులో విచారణ సందర్భంగా, రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే సెలవు రోజుల్లో కూడా పీటీ వారెంట్లు జారీ చేస్తూ తనను వేధిస్తున్నారని క్రిశాంక్ తరపు న్యాయవాదులు వాదించారు. ఈ వాదనలను పరిగణనలోకి తీసుకున్న న్యాయస్థానం ఆయనకు బెయిల్ మంజూరు చేస్తూ, నిబంధనల మేరకు పూచీకత్తులు సమర్పించాలని ఆదేశించింది. అంగన్‌వాడీలకు ఫోన్ల కొనుగోలులో జరిగిన అవకతవకలు, మంత్రులపై తాను చేసిన విమర్శల కారణంగానే తనపై అక్రమ కేసులు బనాయించారని క్రిశాంక్ ఈ సందర్భంగా ఆరోపించారు.